అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :203 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 28 - జనవరి - 2026

## ఫ్రాన్స్ లో తొలి హిందూ దేవాలయానికి శంకుస్థాపన



పారిస్ సమీపంలో హిందూ దేవాలయం నిర్మాణం

ఇండియా నుంచి వచ్చిన తొలి రాళ్లకు ఘన స్వాగతం

మన భారతీయ వాస్తుశిల్ప సంప్రదాయాలు, ఫ్రెంచ్ ఇంజినీరింగ్ నైపుణ్యంతో ఆలయ నిర్మాణం

ఢిల్లీ : భారత్ ఫ్రాన్స్ మధ్య సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలు మరింత బలోపేతమయ్యేలా మరో అడుగు పడింది. పారిస్ సమీపంలోని బుస్సీ-సెయింట్-జార్జెస్‌లో నిర్మాణమవుతున్న మొదటి హిందూ దేవాలయానికి శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన తొలి రాళ్లు వచ్చాయి. ఈ రాళ్లకు అక్కడున్న ఇండియన్ కమ్యూనిటీ ఘన స్వాగతం పలికింది. మిగతా..2లో

## ప్రత్యేక పూజలతో మేడారానికి పగిడిద్దరాజు



పూనుగొండ్ల నుంచి మేడారం దిశగా పగిడిద్దరాజు ప్రయాణం ఘనంగా ప్రారంభమైంది.

కోయ పూజారులు సంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, పగిడిద్దరాజును మేడారం తీసుకొస్తున్నారు.

మేడారం జాతరకు ముందుగా జరిగే ఈ కార్యక్రమం గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది.

మహబూబాబాద్: మేడారం మహాజాతర నేపథ్యంలో గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు మేడారం వైపు బయలుదేరారు. సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోయ పూజారులు పగిడిద్దరాజును మిగతా..2లో

### తెలంగాణ వచ్చిన తొలి పదేళ్లలో
## ప్రజల సమస్యలు తీరలేదు



- తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాలను ప్రారంభించిన కోమటిరెడ్డి
- సరైన విద్య అందితేనే పేదల సమస్యలు తీరుతాయన్న మంత్రి
- విద్యార్థులకు స్కిల్స్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తొలి 10 ఏళ్లలో ప్రజల సమస్యలు తీరలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లొండలోని బొట్టుగూడలో

### ముఖ్యమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో కీలక భేటీ..
# స్పందించిన మల్లు భట్టివిక్రమార్క

- విదేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నిన్న రాత్రి భట్టివిక్రమార్కతో మంత్రులు సమావేశం
- ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని భట్టివిక్రమార్క ప్రశ్న
- సీఎం అందుబాటులో లేనందున తనతో చర్చించేందుకు వచ్చారని స్పష్టీకరణ




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో ఉండగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ నిన్న రాత్రి సమావేశం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ భేటీపై మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని ఆయన ప్రశ్నించారు. మంత్రులు తనతో భేటీ కావడం సాధారణ విషయమేనని ఆయన స్పష్టం చేశారు. ఇది పాలనాపరమైన అంశాలపై జరిగిన సమావేశమని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి అందుబాటులో లేనందున మంత్రులు ఉప ముఖ్యమంత్రిగా తనతో చర్చించేందుకు వచ్చారని ఆయన పేర్కొన్నారు.

### రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గవర్నర్‌కు
## ఫిర్యాదు చేసిన కేటీఆర్



- సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్
- కుంభకోణాన్ని ఆధారాలతో బయటపెట్టడంతో కాంగ్రెస్‌లో వణుకు ప్రారంభమైందన్న కేటీఆర్
- సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్: సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం ఈరోజు గవర్నర్‌ను కలిసి సింగరేణిలో బొగ్గు కుంభకోణం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. మిగతా..2లో

## యాసిడ్ దాడుల వివరాలను మాకు అందజేయాలి రాష్ట్రాలు, యూటీలకు సుప్రీంకోర్టు ఆదేశాలు





- యాసిడ్ దాడుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- యాసిడ్ దాడుల వివరాలను సంవత్సరాల వారీగా అందించాలని అన్ని రాష్ట్రాలకు, యూటీలకు ఆదేశాలు

ఢిల్లీ : యాసిడ్ దాడుల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. యాసిడ్ దాడుల కేసుల సంఖ్య, కోర్టుల్లో వాటి పురోగతి, దాడుల తర్వాత ప్రాణాలతో బయటపడిన వారికి అందించిన పునరావాస చర్యలపై

### మన బంధం ఈనాటి కాదు
## కొత్త శిఖరాలకు ఐరోపా, భారత్ సహకారం

భారత్ , ఈయూ ఒప్పందంపై యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు కోస్టా కీలక వ్యాఖ్యలు




ఢిల్లీ : భారత్- ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం చరిత్రాత్మక ముందడుగు అని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య కీలక ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కుదిరేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో చొరవ చూపారని అన్నారు. ఐరోపా, భారత సహకారం కొత్త శిఖరాలకు చేరుతోందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఈ ఒప్పందం భారత్- ఐరోపా దేశాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. ఐరోపా, భారత బంధం ఈనాటిది కాదని, తమ పూర్వీకులు కూడా గోవాకు చెందిన వారు ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తన విదేశీ భారతీయ కార్డును చూపించారు. "నేను యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడిని కావచ్చు. కానీ నేను విదేశీ భారతీయుడిని కూడా. నా మూలాలు గోవాలో ఉన్నందుకు నేను గర్విస్తున్నాను. నా తండ్రి కుటుంబం ఇక్కడి నుంచే వచ్చింది. అందుకే భారత్ - ఐరోపా మధ్య ఉన్న సంబంధం నాకు మరింత ప్రత్యేకం. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ ది. మన రెండు ఖండాల మధ్య ఎన్నో శతాబ్దాలుగా వ్యాపారం సాగుతోంది. భౌగోళిక రాజకీయ స్థిరత్వానికి, ఆర్థిక వృద్ధికి చాలా ముఖ్యమైనది. ఈ వాణిజ్య ఒప్పందాలు దేశాల మధ్య ఆర్థిక నియమాలతో పాటు భాగస్వామ్య శ్రేయస్సును ప్రోత్సహిస్తాయి. అందుకే ఈ రోజు కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి చారిత్రాత్మక ప్రాధాన్యం ఉంది. ఇప్పటివరకు జరిగిన అత్యంత ప్రతిష్ఠాత్మక ఒప్పందాల్లో ఇది ఒకటి. ఇది సుమారు రెండు బిలియన్ ప్రజల మార్కెట్‌ను సృష్టిస్తుంది."

### వరుసగా 9వసారి బడ్జెట్
## చరిత్ర సృష్టించనున్న నిర్మలమ్మ

- ఫిబ్రవరి 1న వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి
- మోదీ ప్రభుత్వంలోనే అత్యధికంగా బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన రికార్డు
- బడ్జెట్ చరిత్రలో ఆసక్తికరమైన విశేషాలు ఇవే!




ఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి చరిత్ర సృష్టించబోతున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన ఆమె వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఒకే ప్రధానమంత్రి హయాంలో వరుసగా తొమ్మిది బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన తొలి ఆర్థిక మంత్రిగా ఆమె రికార్డు సొంతం చేసుకోనున్నారు. దేశ ఆర్థిక పరిస్థితులు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మధ్య ఈసారి బడ్జెట్‌లో కీలక సంస్కరణలు ఉండనున్నాయని అంచనాలు ఉన్నాయి. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మలా సీతారామన్‌ను మహిళా ఆర్థిక మంత్రిగా నియమించారు.

## నేడు తాడేపల్లికి వైఎస్ జగన్




- మంగళవారం ఉదయం 11.50 గంటలకు బెంగళూరు నుంచి గన్నవరం చేరుకోనున్న జగన్
- రోడ్డు మార్గంలో 12.30 గంటలకు తాడేపల్లి నివాసానికి
- నియోజకవర్గ నేతలతో సమీక్ష నిర్వహించనున్న జగన్

అమరావతి : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు బెంగళూరు నుంచి తాడేపల్లికి రానున్నారు. నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం లక్ష్యంగా వారానికి ఒకరోజు నేతలు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించాలని

### 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు - 303 మండలాల్లో
# ఉద్యానపంటల అభివృద్ధికి ప్రతిపాదనలు

- 20కి పైగా ప్రాజెక్టుల అభివృద్ధితో కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు
- వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి : గ్లోబల్ మార్కెట్ డిమాండ్?కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. జగన్ ప్రభుత్వం పడగొట్టినవి నిలబెడుతూ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేద్దామని దిశానిర్దేశం చేశారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలోని 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా తీర్చిదిద్దేలా సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కి, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో మిగతా..2లో

### మారుతున్న కాలానికి అనుగుణంగా
## పార్టీలో మార్పులు రావాలి

- ★ టీడీపీ బలం, బలగం కార్యకర్తలేనన్న నారా లోకేశ్
- ★ గ్రామ స్థాయి కార్యకర్త పొలిట్‌బ్యూరో వరకు ఎదగాలని ఆకాంక్ష
- ★ పార్టీ పదవులకు టర్మ్ లిమిట్ ఉండాలని ప్రతిపాదన
- ★ పెన్షన్లకే ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్న మంత్రి




అమవరాతి : మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోనూ మార్పులు రావాలని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షుడు పొలిట్‌బ్యూరో స్థాయి వరకు ఎదిగేలా సంస్కరణలు చేపట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని, వారి త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన 25 పార్లమెంట్ నియోజకవర్గాల కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు**

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని బలమైన కార్యకర్తల వ్యవస్థ ఒక్క తెలుగుదేశానికే సొంతమని లోకేశ్ అన్నారు.

మొదటి పేజి తరువాయి

## మన బంధం ఈనాటి కాదు- కొత్త శిఖరాలకు

# ఐరోపా, భారత్ సహకారం

### ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు

### 'వారందరికీ నా ధన్యవాదాలు'

మరోవైపు భారత్ –ఈయూ మధ్య స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం కుదరడంలో పీయూశ్ గోయల్ , సెఫ్ కోవిక్ తీవ్రంగా శ్రమించారని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ అన్నారు. "ఈ ఒప్పందాన్ని పూర్తి చేసేందుకు ఎంతో కష్టపడిన వారందరికీ నా ధన్యవాదాలు. ముఖ్యంగా ఈయూ వాణిజ్య కమిషనర్ మారోస్ సెఫ్ కోవిక్ , భారత వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు. మీరిద్దరు ఈ డీల్ కోసం చాలా కష్టపడ్డారు. ఇలాంటి చారిత్రక ఒప్పందం మీరు లేకుండా ఉంటే సాధ్యమయ్యేది కాదు." అని అన్నారు. "భారత్ – ఈయూ ఒప్పందం వల్ల కేవలం ఆర్థికంగా మాత్రమే బలవంతం కావట్లేదు. ప్రస్తుత అస్థిర ప్రపంచంలో తమ ప్రజలకు భద్రతను అందిస్తున్నాం. ఈ రోజు ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, ప్రజాస్వామ్య దేశాలు వారి తొలి భద్రత, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంతో భారతీయ నైపుణ్యం, సామర్థ్యానికి యూరోపియన్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ తోడై కలిసి పనిచేస్తాయి. ఫలితంగా ఉన్నత స్థాయికి చేరుకుంటాం. మాకు అందించిన ఈ అద్భుతమైన ఆతిథ్యానికి ధన్యవాదాలు. భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాం. ఇది నాకు జీవితాంతం గుర్తుకు ఉంటుంది."

**--ఉర్సులా వాన్‌డెర్ లెయన్, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు**

దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ చర్చల తర్వాత ఈ భారీ ఒప్పందం ఒక కొలిక్కి వచ్చింది. 1962లో ఐరోపా ఆర్థిక సముదాయంతో భారత్ సంబంధాలు ప్రారంభించగా, 2004లో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. 2007లో మొదలైన ఫ్రీూ చర్చలు అనేక అడ్డంకులను దాటుకుని నేడు ఒక వాస్తవ రూపం దాల్చాయి. ఐరోపా సమాఖ్య ఇప్పటికే భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2024–25లో ఇరుపక్షాల మధ్య సుమారు 13 వేల 600 కోట్ల డాలర్ల వాణిజ్యం జరిగింది. ఈ ఒప్పందంతో భారత్‌కు 45 కోట్ల జనాభా ఉన్న ఐరోపా మార్కెట్ అందుబాటులోకి రానుంది. వస్త్రాలు, తోలు వస్తువులు, ఐటీ సర్వీసులు, ఫార్మా రంగానికి ఈ ఒప్పందం ద్వారా భారీ ఊరట కలగనుంది. అటు ఐరోపాకు చెందిన యంత్రాలు, వైన్, ఇతర ఉత్పత్తులపై భారత్ సుంకాలు తగ్గించనుంది. అంతర్జాతీయంగా అమెరికా టారిఫ్ విధానాలు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వంటి అనిశ్చితి నెలకొన్న సమయంలో, ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన సంకేతాన్ని పంపింది.

# నేడు తాడేపల్లికి వైఎస్ జగన్

ఇదివరకే నిర్ణయించిన వైఎస్ జగన్ గత బుధవారం ఏలూరు నియోజకవర్గ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో రేపు బుధవారం కూడా నేతలు, కార్యకర్తలతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు ఉదయం బెంగళూరు నుంచి విమానంలో బయలుదేరిన వైఎస్ జగన్ 11.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 12.50 గంటలకు తాడేపల్లిలోని నివాసానికి జగన్ చేరుకుంటారు. కాగా, ఈ రోజు సాయంత్రం ముఖ్య నేతలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్

అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చామని, ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందని అన్నారు. కుంభకోణాన్ని బహిర్గతం చేశాక అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆరోపించారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10 కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావించే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సింగరేణి టెండర్లలో పారదర్శకత లేదని అన్నారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కీలక వ్యక్తి సృజన్ రెడ్డి ముఖ్యమంత్రికి బావమరిదేనా, కాదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి సోదరులకు ఇదివరకే దోచుకున్నది సరిపోక, హిల్ట్ పాలసీ పేరుతో హైదరాబాద్‌లోని పారిశ్రామిక వాడల్లోని రూ.5 లక్షల కోట్ల విలువైన 9,200 ఎకరాల భూములను కొల్లగొట్టే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కుంభకోణం, హిల్ట్ పాలసీ వంటి ప్రజాధానాన్ని కొల్లగొట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలని గవర్నర్‌ను కోరామని అన్నారు.

## ముఖ్యమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో కీలక భేటీ..

# స్పందించిన మల్లు భట్టివిక్రమార్క

ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ కలిసి ఒక ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఈ భేటీ జరగడం చర్చకు దారి తీసిందని మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ, కొందరు పిచ్చివాళ్లు ఏవేవో మాట్లాడుతుంటారని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.

## తెలంగాణ వచ్చిన తొలి పదేళ్లలో

# ప్రజల సమస్యలు తీరలేదు: కోమటిరెడ్డి

'కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్' ఆధ్వర్యంలో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించిన పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాల ప్రారంభోత్సవ వేదికపై కోమటిరెడ్డి మాట్లాడుతూ... "సరైన విద్య అందితేనే పేదల సమస్యలు తొలగుతాయి. ప్రభుత్వం ఏటా వేల కోట్లు విద్యపై ఖర్చు చేస్తోంది. కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదు" అని అన్నారు. బొట్టుగూడ స్కూల్‌ను ఒక మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని, దేశంలో ఎక్కడా ఇలాంటి ప్రభుత్వ పాఠశాల లేదని, మరెక్కడా కనిపించదని ఆయన గర్వంగా చెప్పారు. స్కూల్‌లో కంప్యూటర్లు, డిజిటల్ బోర్డులు, క్రీడా సదుపాయాలు కల్పించామని వివరించారు. అయితే, విద్యార్థులకు మార్కులు బాగా వస్తున్నా... ఉద్యోగాల సమయంలో అవసరమైన నైపుణ్యాలు (స్కిల్స్) లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "మన విద్యార్థులు మార్కుల్లో ముందుంటారు. కానీ స్కిల్స్ లేకపోతే ఉద్యోగాలు రావు. ఈ విషయంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో సంభాషించారు, టీచర్లతో చర్చించారు. బొట్టుగూడ స్కూల్‌ను రాష్ట్రంలోనే అత్యుత్తమ మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దాలని అన్నారు.

## ఫ్రాన్స్ లో తొలి హిందూ దేవాలయానికి శంకుస్థాపన

శతాబ్దాల నాటి హస్తకళా వారసత్వాన్ని, నైపుణ్యాన్ని ఉపయోగించి ఆలయాన్ని నిర్మించనున్నారు. ఆలయ నిర్మాణం కోసం భారతీయ కళాకారులు స్థానిక ఫ్రెంచ్ రాతి పనివారితో కలిసి పనిచేస్తారు. వీరిలో నోట్రే–డామ్ కేథడ్రల్ పునరుద్ధరణలో పాల్గొన్న నిపుణుల బృందం కూడా ఉంది. భారతీయ వాస్తుశిల్ప సంప్రదాయాలను ఫ్రెంచ్ ఇంజినీరింగ్ నైపుణ్యంతో ఏకం చేసి ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, "భారతదేశం నుంచి మొదటి రాళ్ల రాక ఒక చారిత్రాత్మక మైలురాయి. ప్రతి రాయి వారసత్వం, శ్రద్ధ, ఉద్దేశాన్ని కలిగి ఉంటుంది. ఇది భాగస్వామ్య గౌరవం, సహకారం ద్వారా భారతీయ సంప్రదాయం, ఫ్రెంచ్ ఇంజినీరింగ్ యొక్క ఐక్యతను సూచిస్తుంది" అని తెలిపారు.

## ప్రత్యేక పూజలతో మేడారానికి పగిడిద్దరాజు



ఘనంగా మేడారం తీసుకొస్తున్నారు. పూనుగొండ్ల గ్రామంలో ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించగా, కోయ గిరిజనులు సంప్రదాయ వేషధారణలో పగిడిద్దరాజుకు పూజలు చేశారు. పూజల అనంతరం భక్తుల నినాదాల మధ్య ఊరేగింపుగా పగిడిద్దరాజును మేడారం దిశగా తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన సంప్రదాయాలు, ఆచారాలకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని మంత్రి తెలిపారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆమె వెల్లడించారు. కాగా, ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర వైభవంగా జరుగనుంది. ఈ జాతర కోసం ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రధాన జాతర ప్రారంభానికి ముందే గత కొన్ని రోజులుగా భక్తులు పెద్ద సంఖ్యలో మేడారం జాతరకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# వరుసగా 9వసారి బడ్జెట్- చరిత్ర సృష్టించనున్న నిర్మలమ్మ

మొదటి పేజి తరువాయి

అప్పటి నుంచి వరుసగా బడ్జెట్‌లు ప్రవేశపెడుతూ వస్తున్నారు. 2024లో మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆర్థిక శాఖ బాధ్యతలు ఆమెకే కొనసాగాయి. ఇప్పటివరకు ఆమె ఎనిమిది బడ్జెట్‌లు ప్రవేశపెట్టగా, 2024 ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్ కూడా ఇందులో భాగమే.

### మొర్జారీ దేశాయ్ రికార్డుకు మరింత దగ్గరగా!

అయితే ఈసారి ప్రవేశపెట్టనున్న తొమ్మిదో బడ్జెట్‌తో ఆమె మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రికార్డుకు మరింత దగ్గరవుతారు నిర్మలా సీతారామన్ . దేశాయ్ మొత్తం 10 బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన రికార్డు ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. అయితే వరుసగా తొమ్మిది బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఘనత మాత్రం నిర్మలా సీతారామన్‌కే దక్కనుంది.

బడ్జెట్ చరిత్రలో ఆసక్తికరమైన విషయాలు

మొదటి బడ్జెట్ : స్వాతంత్ర్యం తర్వాత తొలి కేంద్ర బడ్జెట్‌ను 1947 నవంబర్ 26న దేశ తొలి ఆర్థిక మంత్రి ఆర్.కె. షణ్ముఖం శెట్టి ప్రవేశపెట్టారు. ఎక్కువ బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన నేత : మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధికంగా 10 బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. 1959 నుంచి 1969 మధ్య కాలంలో వివిధ ప్రభుత్వాల్లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ రికార్డు సృష్టించారు. పి.చిదంబరం తొమ్మిది సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. 1996లో మొదటిసారి బడ్జెట్ పెట్టిన ఆయన, యూపీఏ ప్రభుత్వ హయాంలో ఐదు వరుస బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. 2013, 2014లో మరో రెండు బడ్జెట్‌లు సమర్పించారు. ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. 1982 నుంచి 1984 వరకు మూడు, 2009 నుంచి 2012 వరకు ఐదు వరుస బడ్జెట్‌లు సమర్పించారు. 1991 నుంచి 1995 వరకు ఐదు వరుస బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆర్థిక సంస్కరణలతో ఈ కాలం చరిత్రలో ప్రత్యేక స్థానం దక్కించుకుంది.

### బడ్జెట్ ప్రసంగాల రికార్డులు

అత్యంత పొడవైన ప్రసంగం : 2020 ఫిబ్రవరి 1వ తేదీన నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగం రెండు గంటల 40 నిమిషాలు సాగి రికార్డు సృష్టించింది. చివరికి రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగాన్ని ముగించారు.

అత్యంత చిన్న ప్రసంగం : 1977లో హీరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన మధ్యంతర బడ్జెట్ ప్రసంగం కేవలం 800 పదాలతోనే ముగిసింది.

### సమయం, తేదీ మార్పులు

బ్రిటీష్ కాలం నుంచి సంప్రదాయంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టేవారు. లండన్ సమయానికి అనుగుణంగా ఆ విధానం కొనసాగింది. అయితే 1999లో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టే పద్ధతిని ప్రారంభించారు. అప్పటి నుంచి ఇదే సమయం కొనసాగుతోంది. 2017లో మరో కీలక మార్పు చేశారు. బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీని వల్ల ఏప్రిల్ 1 నుంచే కొత్త ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అమలు చేసే అవకాశం ఏర్పడింది. ఈసారి ఆదివారం అయినా కూడా ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు నిర్మలమ్మ.

హల్వా వేడుక

మరోవైపు, ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో నిర్మలా సీతారామన్ మంగళవారం హల్వా వేడుకను నిర్వహించారు. భారత్ లో ఏ మంచి కార్యక్రమం ప్రారంభించినా ముందుగా తీపి పదార్థాలు పంచడం శుభప్రదంగా భావిస్తారు. అందుకే ఏటా బడ్జెట్ కు ముందు సంప్రదాయం ప్రకారం, ఢిల్లీలోని కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయం– నార్త్ బ్లాక్ లో హల్వా వేడుక చేస్తుంటారు. బడ్జెట్ తయారీ ప్రక్రియలో పాల్గొనే అధికారులకు, సిబ్బందికి ఆ హల్వాను పంచిపెడతారు.

### బడ్జెట్ లాక్ -ఇన్ పీరియడ్

హల్వా వేడుకతో బడ్జెట్ లాక్ -ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బడ్జెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది – పార్లమెంట్ లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్ లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, ఇంటెలిజెన్స్ బ్యూరోల నిరంతర పర్యవేక్షణలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. అత్యవసర సమయాల్లో మాత్రం భద్రతా సిబ్బంది సమక్షంలో ఫోన్ చేసుకునే వీలు కల్పిస్తారు.

# యాసిడ్ దాడుల వివరాలను మాకు అందజేయాలి- రాష్ట్రాలు, యూటీలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

వివరణాత్మక సమాచారాన్ని సమర్పించాలని దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది.

పిల్ దాఖలు చేసిన బాధితురాలు

యాసిడ్ దాడి బాధితురాలు, సామాజిక కార్యకర్త షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారిస్తూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్?మాల్య బాగ్చి నేతృత్వంలోని ధర్మాసనం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ ఆదేశాలను జారీ చేసింది. ఈ ఆదేశాలను పాటించడానికి రాష్ట్రాలు, యూటీలకు నాలుగు వారాల గడువును ఇచ్చింది.

### సంవత్సరాల వారీగా డేటా

యాసిడ్ దాడి కేసులపై సంవత్సరాల వారీగా డేటాను సమర్పించాలని రాష్ట్రాలు, యూటీలను సుప్రీంకోర్టు కోరింది. వీటిలో ఛార్జ్ షీట్లు దాఖలైన కేసుల సంఖ్య, అలాగే కోర్టు స్థాయిలో విచారణలో ఉన్న, పెండింగ్?లో ఉన్న కేసుల సంఖ్య గురించి కూడా సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. హైకోర్టులు సహా అప్పీలేట్ కోర్టుల్లో దాఖలైన అప్పీళ్ల సంఖ్య గురించి తెలియజేయాలని పేర్కొంది. అలాగే యాసిడ్ బాధితుల కేసు నిర్దిష్ట వివరాలను, వారి విద్యా నేపథ్యం, ఉద్యోగం, వైవాహిక స్థితి, చికిత్స, పునరావాసం వంటి వివరాలను అందించాలని సుప్రీంకోర్టు కోరింది. అలాగే బాధితులను యాసిడ్ తాగమని బలవంతం చేసిన కేసుల వివరాలను తమకు అందజేయాలని ఆదేశించింది. యాసిడ్ బాధితుల పునరావాస ప్రయత్నాల పరిధి, ప్రభావాన్ని అంచనా వేయడానికి ఈ సమాచారం చాలా ముఖ్యమైనదని విచారణ సందర్భంగా కోర్టు అభిప్రాయపడింది.

### యాసిడ్ దాడి క్రూరమైనది!

ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. యాసిడ్ దాడులను క్రూరమైన దాడిగా అభివర్ణించారు. అటువంటి నేరాలకు పాల్పడేవారిని శిక్షించడానికి ప్రస్తుత చట్టాలు సరిపోకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. యాసిడ్ దాడులకు పాల్పడిన నేరస్థులను శిక్షించడానికి చట్టాన్ని సవరించే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. యాసిడ్ దాడి బాధితులు అంతర్గత గాయాల బారిన పడుతున్నారని షాహీన్ మాలిక్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అటువంటి ప్రాణాంతక దాడుల నుంచి బయటపడిన వారిని దివ్యాంగులుగా గుర్తించేందుకు చట్టబద్ధమైన నిర్వచనాన్ని విస్తరించాలని కోరారు. తద్వారా యాసిడ్ దాడి బాధితులు మెరుగైన పరిహారం, మద్దతు, దీర్ఘకాలిక వైద్య సంరక్షణను పొందేందుకు వీలు కల్పించాలని దేశ అత్యున్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు.


కఠిన చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేదు!

యాసిడ్ విక్రేతలకు, దాడులకు పాల్పడిన నేరస్థులకు కఠిన శిక్షలు వేస్తున్నా దేశంలో యాసిడ్ దాడులు ఒక ముఖ్యమైన సమస్యగా కొనసాగుతున్నాయి. అయితే యాసిడ్ దాడుల బాధితులకు పరిహారం, పునరావాసం, ఆ కేసులపై సకాలంలో విచారణపై కోర్టులు సంవత్సరాలుగా పలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. అయితే రాష్ట్రాల్లో వీటి అమలు మాత్రం అంతంత మాత్రంగానే ఉందనే వాదనలు ఉన్నాయి. యాసిడ్ దాడి బాధితులకు చట్టపరమైన, వైద్య, పునరావాసం విషయాల్లో సమగ్ర సమాచారాన్ని సేకరించడం ద్వారా, సుప్రీం కోర్టు వ్యవస్థాగత లోపాలను అంచనా వేయాలని యోచిస్తోంది. అలాగే బలమైన శాసన సంస్కరణల కోసం కృషి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను అదేశాలను జారీ చేసింది. యాసిడ్ దాడుల వివరాలను సంవత్సరాల వారీగా తమకు అందించాలని కోరింది. అలాగే ఛార్జిషీట్లు దాఖలైన కేసుల సంఖ్య గురించి కూడా సమాచారం అందించాలని ఆదేశించింది. కోర్టు స్థాయిలో విచారణలో ఉన్న, పెండింగ్?లో ఉన్న కేసుల సంఖ్య గురించి కూడా సమాచారం ఇవ్వాలని స్పష్టం చేసింది. అందుకు రాష్ట్రాలు, యూటీలకు నాలుగు వారాల గడువు ఇచ్చింది.

# 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు - 303 మండలాల్లో ఉద్యానపంటల అభివృద్ధికి ప్రతిపాదనలు

మొదటి పేజి తరువాయి

సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, చాలా వరకు ప్రాజెక్టులు పెండింగులో పెట్టిందని మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని అలాగే తక్కువ నిధులతో త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సీఎం తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. త్వరితగతిన ఇరిగేషన్ ప్రాజెక్టులు: గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు–నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలన్నారు. ఈ దిశగా సుమారు 20కి పైగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు అందించవచ్చని అధికారులు సీఎంకు తెలియజేశారు. సీమ ప్రాజెక్టులతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లవచ్చన్నారు. అప్పుడు పోలవరం–వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ప్రాధాన్యతల వారీగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు



సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఉద్యాన ఉత్పత్తుల్లో రాయలసీమ నంబర్?వన్?: ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించినట్టు సీఎంకు తెలిపారు. ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లలో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు విస్తరించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని, ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్?గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. దుబాయికి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి సమావేశంలో వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయలసీమ ప్రాంతం ఉద్యాన రంగంలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం మెండుగా కన్పిస్తోందని దీనికి అనుగుణంగా ఎకో సిస్టం అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉద్యాన రంగ అభివృద్ధికి అవసరమైన రూరల్ రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని సూచించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సాధించాలని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ తదితర లాజిస్టిక్స్ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రాధాన్యతలు ఇలా: 10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలను సమావేశంలో ఖరారు చేశారు. వెలిగొండ, కొరిశపాడు లిఫ్ట్? ఇరిగేషన్? స్కీం, పాలేరు రిజర్వాయర్?, మల్లెమడుగు లిఫ్ట్?–రిజర్వాయర్?, శ్రీ బాలాజీ రిజర్వాయర్?, కుప్పం బ్రాంచ్? కెనాల్? ఈ జాబితాలో ఉన్నాయి. పుంగనూరు బ్రాంచ్? కెనాల్?, మూలపల్లి లిఫ్ట్? ఇరిగేషన్? స్కీం, హంద్రీ–నీవా ప్రధాన కాల్వ పనులు, అట్లూరుపాడు–మెర్లపాక ఎస్–ఎస్ఎల్సీ, నీవా బ్రాంచ్ కెనాల్ పనులు, జీడిపల్లి–భైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రాధాన్యత క్రమంలో పెట్టారు. జీడిపల్లి–అప్పర్? పెన్నార్ ఎత్తిపోతలు, అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు, పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, కడప, కోడూరు వరకు గాలేరు–నగరి సుజల స్రవంతి, అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్దరణ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నారు. పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి–అలగనూరు–గాజులదిన్నె ప్రాజెక్టులు, ఏడు జిల్లాల్లో 1011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి కూడా ప్రాధాన్యత జాబితాలో ఉన్నాయి.

# మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి

మొదటి పేజి తరువాయి

"స్వర్గీయ ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ, మన బలం, బలగం మన కార్యకర్తలే. పుంగనూరులో నామినేషన్ పత్రాలు లాక్కున్నప్పుడు మీసాలు మెలేసిన అంజిరెడ్డి తాత, మాచర్లలో రక్తమోడుతున్నా పోలింగ్ బూత్?లో నిలబడిన మంజుల, విజయవాడలో కంటిచూపు కోల్పోయినా జై టీడీపీ అన్న చెన్నుపాటి గాంధీ, మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు అని ప్రాణాలు విడిచిన తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే నాకు స్ఫూర్తి" అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు.

### దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్

దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిందే టీడీపీ అని లోకేశ్ గుర్తుచేశారు. "1983లోనే రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తి హక్కు వంటివి ఎన్టీఆర్ తెచ్చారు. ఆయన స్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ ఆయనే. 75 ఏళ్ల వయసులో కూడా ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారు" అని కొనియాడారు.

### కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11

చంద్రబాబు ముందుచూపు వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని లోకేశ్ తెలిపారు. 1995లో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని, కానీ నేడు సైబరాబాద్ వల్లే లక్షలాది కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. "మన నాయకుడు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే, కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి 'టీం 11' బ్రాండ్ అంబాసిడర్లు" అంటూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి సంస్థలు ఏపీకి రావడానికి చంద్రబాబుపై ఉన్న నమ్మకమే కారణమన్నారు.



ఒక్క పెన్షన్ లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని లోకేశ్ తెలిపారు. "దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం. వికలాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. ఒక్క పెన్షన్లకే ఏడాదికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, 150 రోజుల్లో 16 వేల డీఎస్సీ పోస్టుల భర్తీ వంటివి పూర్తిచేశాం" అని వివరించారు.

### చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలపై ఉందని లోకేశ్ సూచించారు. "మనం పనులు చేయడం ఎంత ముఖ్యమో, చేసిన పనులను చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. పెన్షన్ చరిత్రను ప్రజలకు వివరించాలి. రూ.200 ఉన్న పెన్షన్?ను మనమే రూ.2 వేలు చేసి, ఇప్పుడు రూ.4 వేలకు పెంచామని స్పష్టంగా చెప్పాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

### గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో వరకు ఎదగాలి

పార్టీలో అంతర్గత సంస్కరణల ఆవశ్యకతను లోకేశ్ నొక్కిచెప్పారు. "పార్టీలో ప్రతి పదవికి టర్మ్ లిమిట్ ఉండాలి. ఒకే వ్యక్తి ఒక పదవిలో రెండుసార్లు కంటే ఎక్కువ ఉండకూడదు. వారు ప్రమోట్ కావాలి. ఒక సామాన్య గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్?బ్యూరో వరకు ఎందుకు రాకూడదు దీనికోసం పొలిట్‌బ్యూరోలో పోరాడాను" అని తెలిపారు.

### రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది

మహానాడులో తీర్మానించిన 'ఆరు శాసనాలను' పార్టీ నాయకులు తప్పనిసరిగా పాటించాలని లోకేశ్ ఆదేశించారు. కార్యకర్తలకే పెద్దపీట వేయాలని, యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహించాలని, సామాజిక న్యాయం పాటించాలని, మహిళలను గౌరవించాలని సూచించారు. అన్నదాతకు అండగా నిలుస్తూ, తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.

# ఉపాధి హక్కుకు ప్రత్యక్ష పోరాటం

బంజేపల్లిలో కూలీలతో కలిసి పనిలోకి దిగిన సర్పంచ్ సుగుణమ్మ





**అక్షర విజేత నిజాంసాగర్ జనవరి 27 :** నిజాంసాగర్ మండలం బంజేపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ బలమైన సందేశం ఇచ్చింది. ఏఐసీసీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆదేశాల మేరకు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సూచనలతో గ్రామ సర్పంచ్ ఏలే సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎం ఎన్ ఈజీఎస్ హక్కులను యథాతథంగా కొనసాగించాలని, దాని స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఉపాధి హక్కు ప్రజల మౌలిక హక్కు అని స్పష్టం చేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో ఉపదామి కూలీలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వలలో చిక్కిన కొండచిలువ

కాపాడిన యువకులు



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో గల రాయరావు చెరువులో జాలర్లు చేపల కోసం వేసిన వలలో మంగళవారం ఉదయం సుమారు ఆరు అడుగుల పొడవు గల కొండచిలువ చిక్కింది. అటుగా వెళ్లిన స్థానిక యువకులు అది గమనించి కర్రల సహాయంతో విడిపించారు. దీంతో వలలో చిక్కుకున్న కొండచిలువ బతుకు జీవుడా అనుకొని నీళ్లలోకి దూకి వెళ్ళిపోయింది. ఈ విషయమై స్థానిక సెక్షన్ ఆఫీసర్ సాయిరాం కి తెలియడంతో చెరువు అలుగు పారుతున్నప్పుడు కూడా ఒక కొండచిలువ చిక్కిందని గుర్తు చేశారు. వాకింగ్ వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

# భాషాభివృద్ధి వలన విద్యార్థుల వికాసం

ఎంఈఓ చంద్రప్ప

ఘనంగా కోటపల్లి మండల 'రూప్-టీఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కోటపల్లి మండల కేంద్రంలో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ స్టేట్ మండల శాఖ 2026 నూతన క్యాలెండర్?ను ఎంఈఓ చంద్రప్ప, ఎంపీడీవో హేమంత్ లుమంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రప్ప మాట్లాడుతూ విద్యార్థులలో భాషా నైపుణ్యాలను పెంచడం వలన వారు మరింత అభివృద్ధి సాధించగలరని పేర్కొన్నారు. జాతీయ భాష హిందీ, మాతృభాష తెలుగులో విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో భాషా ఉపాధ్యాయులు తీవ్రంగా కృషి చేస్తున్నారని, విద్యార్థులలో భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా సహ అధ్యక్షులు ఎర్రవల్లి రవి, జిల్లా సంయుక్త ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు కీలక పాత్ర పోషించారు. మండల అధ్యక్షురాలు ఫాతిమా బేగం, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కోశాధికారి నవీన్ రాజ్ కుమార్ నేతృత్వంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు వెంకటేశం, ఎన్.శ్రీనివాస్, ఎ.తిరుపతి, కోటపల్లి పాఠశాల ఉపాధ్యులు బుచ్చిరెడ్డి, లక్ష్మణ్, మల్లేశం, మోహన్, అంజయ్య, తిరుమలయ్య, యాదవరెడ్డి, శివప్రసాద్, ఎల్లేష్ కుమార్,వెంకట నరసింహ రెడ్డి, శ్యామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న క్రీడాకారులు



**అక్షర విజేత గజ్వేల్ :** తోటి మిత్రుడు తానేష్ కుటుంబానికి క్రీడాకారులు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎల్మా రాజయ్య కుటుంబాన్ని మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు పనగట్ల శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. జగదేవపూర్ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన కేసీర్ సేన టిమ్ క్రీడాకారులు తమకు వచ్చిన 5000 రూపాయల నగదును సర్పంచ్ క్రికెట్ టిమ్ కెప్టెన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కలిసి క్రీడాకారుల చేతుల మీదుగా మృతి చెందిన కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు,మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ మచ్చ గణేష్, వార్డు సభ్యులు దాచారం బాల్ నర్సయ్య,బచ్చలి భాస్కర్, పన్నీర్ రామచంద్రం, డప్పు సాయి, మాజీ వార్డ్ సభ్యుడు కొంపెల్లి మహేష్,యూత్ అధ్యక్షులు పనగట్ల గణేష్,క్రీడాకారులు పనగట్ల వంశీ,చింతకింది శ్రీకాంత్, హరికృష్ణ ,సన్నీ రాగుల శ్రీకాంత్, ఎలేందర్, శ్రీనివాస్,మహేందర్ రెడ్డి, సాయి,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ



**అక్షర విజేత, తరిగొప్పుల :** మండలకేంద్రంలోనీ అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్వాడీ స్థాయి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్య లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల వేషాధారణ సరైనది కాదు

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి





**అక్షర విజేత,గణపురం :** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బతకమ్మ , బోనాలు, పోతరాజు, వేషాలు వేసి మన సంస్కృతిని కాపాడుతున్నశీ అని చెప్పే ఈ ఎంజీఎం స్కూల్ వాళ్లకు భారత రాజ్యాంగాన్ని కూడా కాపాడాలని తెలియక పోవడం చాలాభాదకరం ఇక్కడ స్వతంత్ర, గణతంత్ర వేడుకల్లో విద్యార్థులకు వేయవలసింది స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహానీయుల వేశదారణ.గణతంత్ర ఉద్యమం అంటే భారత రాజ్యాంగం, అంబేద్కర్ వేషధారణ అది తెలియకపోవడం విడ్డూరం మీరు బతకడం కోసం రాజ్యాంగ విలువని చంపవద్దని హెచ్చరిస్తున్నాం.ఈ దుర్మార్గపు విధానం సంస్కృతిని పూర్తిగా ధర్మసమాజ్ పార్టీ వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే ఇది భిన్నత్వంలో, ఏకత్వ దేశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు ఈ భారత రాజ్యాంగాన్ని రాసి అనేకసార్లు చర్చలు జరిపి అమలు చేసి కోటానుకోట్ల మంది పీడితులకు, అన్నం లేని వాళ్ళ సంకెళ్లు తెంపబడిన రోజు అది మీకు తెలియకపోవడం బాధాకరం. మీరు ఈరోజుస్కూల్ నడుపుతున్నారంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దయవల్ల, భారత రాజ్యాంగం దయవల్ల అని తెలుసుకోకపోవడం బాధాకరం.అందుకే ప్రతి జెండా దగ్గర జనవరి 26 రోజున అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని తన ఫోటోలు పెట్టమని గత ఏడు సంవత్సరాల నుంచి ధర్మసమాజ్ పార్టీగా మేము చెప్తూనే ఉన్నాం.అది మీ చెవికి ఎక్కక ,ఈ పండుగ కూడా అన్ని సంస్కృతి పండుగ లాగానే చేసినందుకు, మీకు భారత రాజ్యాంగం పైన గౌరవం లేదని, మీ ఉనికి కోసమే బతుకుతున్నట్టుగా మాకు అనిపిస్తుంది. ఇప్పటికే కొన్ని పాఠశాలలు తప్పులు చేస్తున్నాయి అందులో మీరు గణతంత్ర దినోత్సవం రోజున అంటే ఈ దేశంలో ఉన్న ప్రతి పౌరుడి తలను లెక్క కట్టి తనకు రావలసిన విద్య, వైద్య, ఆరోగ్య, ఉపాధి సమస్త రంగాల్లో ఉన్న వాటాను తీసుకోవాలని చెప్పి ఓటు హక్కును కల్పించి, ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం అని ప్రకటించిన ఇంత గొప్ప రోజు ఇంత ఘోరంగా నీచమైన స్థితిలో పిల్లలకి వేషాలు వేసి కనిపించడం అంటే భవిష్యత్ తరాల వారికి మీరుఇచ్చేసాంకేతంతప్పుదోవలో ప్రయత్నిస్తుందన్న విషయం గమనించాలి. జనవరి 26 రోజున భారత రాజ్యాంగ పుస్తకాలు ప్రతి విద్యార్థి చేతిలో మీరు పెట్టి ఉంటే, భారత రాజ్యాంగ పీఠికను మీ స్కూల్లో చదివి ఉంటే బాగుండేది.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ , మండల ఎంఈఓ చట్ట రీత్యా చర్య తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి అన్నారు.

# గుగులోత్ నెజ్జి మృతికి బిఆర్ఎస్ నాయకుల సంతాపం



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామ పరిధిలోని సోమ్లా తండాకు చెందిన గుగులోత్ నెజ్జి అనారోగ్యంతో కన్నుమూశారు. నెజ్జి మృతి పట్ల స్థానిక బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేశారు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు విషయం తెలుసుకున్న గరిడేపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణ నాయక్, ఇతర ముఖ్య నాయకులతో కలిసి మంగళవారం సోమ్లా తండాలోని నెజ్జి నివాసానికి చేరుకున్నారు. ఆమె పార్థివ దేహంపై పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ మరియు నాయకత్వం ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పాల్గొన్న ముఖ్య నాయకులు ఈ నివాళులర్పించిన వారిలో చెరువుతండ మాజీ సర్పంచ్ దేవి కృష్ణ, కల్మలచెరువు మాజీ సర్పంచ్ జమ్ము మక్త నాయక్, సీత్ల తండా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోతు రాంబాబు నాయక్ ఉన్నారు. వారితో పాటు:

మాజీ వార్డు సభ్యులు నాగేందర్ నాయక్
భానోత్ సామ్యా నాయక్
రవీందర్, రాంబాబు, బాలు
భూక్య ఏత, భూక్య బాలు
బానోతు రాజేష్

వీరితో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు తండా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నెజ్జికి కన్నీటి వీడ్కోలు పలికారు

# భవనాలకు పటిష్టమైన అగ్ని నిరోధక వ్యవస్థ

(సి.హెచ్.ప్రతాప్)

**అక్షర విజేత :** హైదరాబాద్ మహానగరంలో అత్యంత రద్దీగా ఉండే నాంపల్లి ప్రాంతం జనవరి 24, శుక్రవారం నాడు ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నిత్యం వేలాది మంది ప్రయాణికులు, వ్యాపారులు కదలాడే రైల్వే స్టేషన్ ప్రధాన రహదారిపై ఉన్న 'బచ్చా ఫర్నిచర్ కాసిల్' అనే బహుళ అంతస్తుల భవనంలో చెలరేగిన అగ్నిప్రమాదం, నగర జీవనంలో దాగి ఉన్న భద్రతా సవాళ్లను మరోసారి గుర్తు చేసింది. మధ్యాహ్నం సమయంలో పై అంతస్తులో మొదలైన మంటలు క్రమంగా వ్యాపించి భవనం మొత్తాన్ని కమ్మేయడం, నగరంలోని వాణిజ్య ప్రాంతాల్లో అగ్ని భద్రత ఎంత కీలకమో స్పష్టంగా చూపించింది. షోరూంలో ఉన్న కలప, ఫర్నిచర్ తయారీకి ఉపయోగించే ఫోమ్, పాలిష్?కు సంబంధించిన పదార్థాలు మంటలు వేగంగా విస్తరించడానికి కారణమయ్యాయి. దట్టమైన పొగ చుట్టుపక్కల ప్రాంతమంతా వ్యాపించడంతో స్థానిక ప్రజల్లో ఆందోళన ఏర్పడింది. అయితే, ఇలాంటి పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది చూపిన అప్రమత్తత, సమన్వయం ప్రశంసనీయం. సమాచారం అందిన వెంటనే అనేక ఫైర్ ఇంజిన్లు సంఘటనా స్థలానికి చేరుకుని, క్లిష్ట పరిస్థితుల్లోనూ మంటలను అదుపులోకి తీసుకురావడానికి నిరంతరం శ్రమించారు. భవనం లోపల చిక్కుకున్న వారు సురక్షితంగా బయటపడేందుకు చేపట్టిన రెస్క్యూ చర్యలు మానవతా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి. ఈ ఘటన మన నగరాల్లో అగ్ని భద్రతపై మరింత సమగ్రంగా ఆలోచించాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో ఉన్న వాణిజ్య భవనాల్లో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు నిరంతరంగా సమీక్షించుకోవడం ఎంత అవసరమో ఇది గుర్తు చేస్తోంది. అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ద్వారాలు, ఎలక్ట్రికల్ భద్రత వంటి అంశాలు కేవలం ఒకసారే ఏర్పాటు చేయడం సరిపోదు; కాలానుగుణంగా అవి పనిచేస్తున్నాయో లేదో చూసుకోవడం మరింత ముఖ్యం. నాంపల్లి ఘటన నుండి మనం తీసుకోవాల్సిన ముఖ్యమైన పాఠం---ముందస్తు జాగ్రత్తలే పెద్ద ప్రమాదాలను తగ్గించగలవన్న సత్యం. నగర ప్రణాళికలో భాగంగా ఫైర్ సేఫ్టీ ఆడిట్లు, మాక్ డ్రిల్స్, అత్యవసర స్పందన శిక్షణలు క్రమం తప్పకుండా జరిగితే, ప్రమాద సమయంలో జరిగే నష్టం గణనీయంగా తగ్గుతుంది. వ్యాపార సంస్థలు, భవన యజమానులు, ఉద్యోగులు---అందరూ కలిసే భద్రతను ఒక భాగస్వామ్య బాధ్యతగా భావించినప్పుడే నిజమైన మార్పు సాధ్యం. ప్రభుత్వం, స్థానిక సంస్థలు, అగ్నిమాపక విభాగం కలిసి ప్రజల్లో అవగాహన పెంచే దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపడితే, అగ్ని ప్రమాదాలపై సన్నద్ధత పెరుగుతుంది. పాఠశాలలు, కార్యాలయాలు, వాణిజ్య సముదాయాల్లో శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భయాన్ని కాకుండా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చు. అగ్నిప్రమాదం ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందో ముందుగా చెప్పలేము కానీ, ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం మాత్రం మన చేతిలోనే ఉంది. నాంపల్లి అగ్నిప్రమాదం ఒక విషాద సంఘటన మాత్రమే కాదు, భద్రతపై మరింత అప్రమత్తంగా మారేందుకు ఒక అవకాశంగా కూడా మారాలి. మంటలు ఆరిన తరువాత కాదు, మంటలు అంటుకునే అవకాశమే లేకుండా చూసుకోవడమే అసలైన విజ్ఞత. నేడు తీసుకునే చిన్న జాగ్రత్తలు రేపటి పెద్ద ప్రమాదాలను నివారించగలవన్న భావన ప్రతి ఒక్కరిలో బలపడితే, మన నగరాలు మరింత సురక్షితంగా మారతాయి. ప్రాణభద్రత అనేది నిబంధనల విషయం మాత్రమే కాదు---అది మనందరి భాగస్వామ్య సంస్కారం కావాల్సిన అవసరం ఉంది.

# "సాగును కాటేస్తున్న 'నకిలీ' విషం: అన్నదాత భయమే పెట్టుబడిగా రసాయన మాఫియా పంజా!"

కొత్తగా రాబోతున్న 'పురుగుమందుల నిర్వహణ బిల్లు--2025' ఈ నకిలీ దందాకు చరమగీతం పాడుతుందా?





**అక్షర విజేత :** ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, మార్కెట్ మాయాజాలం మరోవైపు నకిలీ విత్తనాలు ఇంకో రైతును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వీటికి తోడు, నకిలీ పురుగుమందుల విషం సాగును లోపల నుంచే మెల్లగా చంపేస్తోంది. పంటను కాపాడాలన్న రైతు ఆందోళననే పెట్టుబడిగా మార్చుకుని, రసాయన మాఫియా లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించింది. ఈ ప్రమాదకర దందాకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కాలం చెల్లిన పాత చట్టాల స్థానంలో, లి పురుగుమందుల నిర్వహణ బిల్లు--2025'లిను ప్రతిపాదించి, నకిలీ తయారీదారుల ఆటకట్టించేందుకు రంగం సిద్ధం చేసింది..

**భయం చుట్టూ విస్తరిస్తున్న వ్యాపార సామ్రాజ్యం**

నేటి వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం ఒక అవసరం కాదు -- రైతుకు ఒక అత్యవసర పరిస్థితిగా మారిపోయింది. పంటలో చిన్న తెగులు, పురుగు కనిపించినా, "మొత్తం పంట నాశనం అవుతుందేమో" అన్న భయం రైతును వెంటాడుతుంది. అదే భయాన్ని అవకాశంగా మలుచుకుని, కొన్ని కంపెనీలు నాణ్యత లేని రసాయనాలను ఆకర్షణీయమైన ప్యాకింగ్?లతో మార్కెట్లోకి నెట్టేస్తున్నాయి. నిపుణుల అంచనాల ప్రకారం, దేశంలో ఏటా రూ.6,000--8,000 కోట్ల వరకు నకిలీ పురుగుమందుల వ్యాపారం సాగుతోంది. రైతు పెట్టే పెట్టుబడిలో దాదాపు 25 శాతం నేరుగా నష్టంగా మారుతోందన్నది చేదు నిజం...

**కిలీల కాటు -- రైతుకే కాదు,వ్యవస్థకే ముప్పు**

నకిలీ పురుగుమందుల ప్రభావం రైతు జేబుతోనే ఆగిపోవడం లేదు. వ్యవసాయ వ్యవస్థ మొత్తం దీని వల్ల దెబ్బతింటోంది. రోగాలు తగ్గకపోగా పంట ఎండిపోవడం, పెరుగుదల ఆగిపోవడం దిగుబడులు పడిపోవడంతో రైతు అప్పుల ఊబిలోకి జారుకోవడం.

**భూసారం క్రమంగా నాశనం కావడం**

భూగర్భజలాలు,పర్యావరణం కలుషితం కావడం ఇవే కాకుండా, పిచికారీ సమయంలో సరైన రక్షణ లేకపోవడం వల్ల రైతుల్లో శ్వాసకోస వ్యాధులు, చర్మ సమస్యలు పెరుగుతున్నాయి. చివరికి ఆ విషపదార్థాలే మన ఆహారంలోకి చేరి సామాన్యుడి ఆరోగ్యానికీ ముప్పుగా మారుతున్నాయి..

**కొత్త చట్టం: నకిలీ రాయుళ్లకు భయం కలిగించేనా!**

ప్రస్తుతం అమల్లో ఉన్న 1968 నాటి కీటక నాశిని చట్టం నేటి పరిస్థితులకు సరిపోవడం లేదు. నామమాత్రపు జరిమానాలు, బలహీన శిక్షలు నకిలీ మాఫియాకు ఎలాంటి భయం కలిగించలేకపోయాయి. ఈ లోపాలను సరిదిద్దేందుకే కేంద్ర ప్రభుత్వం లి'పురుగుమందుల నిర్వహణ బిల్లు--2025'లిను తీసుకొచ్చింది. ఈ బిల్లుపై ఫిబ్రవరి 4లోపు అభిప్రాయాలు, సూచనలు పంపాలని కేంద్రం కోరింది..

**కఠిన చట్టం.. రైతుకు రక్షణ కవచం**

వ్యవసాయ రంగంలో తిష్టవేసిన నకిలీ మాఫియా అంతానికి ప్రభుత్వం సిద్ధం చేసిన ఈ నూతన నిబంధనలు అన్నదాతకు కొండంత అండగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా:

**శిక్షల కొరడా – నకిలీలకు చెక్:** నకిలీ లేదా నిషేధిత పురుగుమందుల తయారీ, విక్రయాలే లక్ష్యంగా విధిస్తున్న రూ. 50 లక్షల గరిష్ఠ జరిమానా, ఐదేళ్ల జైలు శిక్ష వంటి నిబంధనలు అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఇది కేవలం శిక్ష మాత్రమే కాదు, నకిలీల సామ్రాజ్యాన్ని వేళ్లతో సహా పెకిలించే గట్టి హెచ్చరిక.

**డిజిటల్ పర్యవేక్షణ – పారదర్శక ప్రయాణం:** 'క్యూఆర్ కోడ్' (QR Code) ఆధారిత ట్రేసిబిలిటీ వ్యవస్థ ద్వారా ప్రతి బాటిల్ ప్రయాణాన్ని తయారీ కేంద్రం నుండి రైతు పొలం వరకు డిజిటల్ పద్ధతిలో ట్రాక్ చేయడం సాధ్యమవుతుంది. ఈ సాంకేతిక అడ్డుకట్టతో సరఫరా గొలుసులో నకిలీలు ప్రవేశించే అవకాశమే లేకుండా పోతుంది. పరిహార హక్కు – తక్షణ న్యాయం: నాణ్యత లేని మందుల వల్ల పంట నష్టపోతే, రైతు కోర్టుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా నేరుగా కంపెనీల నుంచే పరిహారం పొందే వెసులుబాటు కల్పించడం ఒక విప్లవాత్మక మార్పు. ఇది రైతుకు ఆర్థిక భరోసాతో పాటు చట్టబద్ధమైన రక్షణను నిర్ధారిస్తుంది.

**కఠిన నియంత్రణ – లైసెన్సుల రద్దు:** కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, నిబంధనలు ఉల్లంఘించే డీలర్లు మరియు తయారీదారుల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే అధికారం అధికారులకు ఇవ్వడం అభినందనీయం. ఈ చర్య వ్యవసాయ ఇన్?పుట్ల రంగంలో జవాబుదారీతనాన్ని పెంచి, నైతిక విలువల తో కూడిన వ్యాపారానికి మార్గం సుగమం చేస్తుంది.

**అప్రమత్తతే రైతును కాపాడేది**

"నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల నియంత్రణకు చట్టాలు ఎన్ని కఠినంగా రూపొందించినప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతు అప్రమత్తతే అన్నింటికన్నా బలమైన రక్షణ కవచం. ప్రతి కొనుగోలులోనూ పారదర్శకత ఉండాలి; కంపెనీ పేరు, బ్యాచ్ సంఖ్య స్పష్టంగా నమోదైన 'పక్కా బిల్లు' తీసుకోవడం రైతు బాధ్యత మాత్రమే కాదు, మోసపోతే పోరాడేందుకు ఒక ఆయుధం కూడా. డీలర్ల వ్యాపార ప్రయోజనాలకు ప్రభావితం కాకుండా, వ్యవసాయాధికారుల శాస్త్రీయ సలహాలకు పెద్దపీట వేయాలి. అనవసర రసాయన ప్రయోగాలతో సాగును సంక్షోభంలోకి నెట్టుకోకుండా విజ్ఞతతో వ్యవహరించాలి. ఎక్కడ నకిలీల ఆనవాళ్లు కనిపించినా, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా తనతో పాటు తోటి రైతుల ప్రయోజనాలను కాపాడే సామాజిక బాధ్యతను ప్రతి కర్షకుడు స్వీకరించాలి." అన్నదాతను పట్టి పీడిస్తున్న నకిలీల బెడదను అరికట్టడం వ్యవస్థల కర్తవ్యమే కాదు, సామాజిక బాధ్యత కూడా. చట్టాల అమలులో కఠినత్వం, కార్పొరేట్ శక్తుల ప్రలోభాల నుంచి రైతుకు రక్షణ కల్పించినప్పుడే సాగు లాభసాటిగా మారుతుంది. అవగాహనతో కూడిన శాస్త్రీయ సాగు వైపు రైతు అడుగులు వేయడమే 'రైతే రాజు' నినాదానికి అసలైన సార్థకత."

జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# మా గ్రామానికి నిధులు మంజూరు చేయండి



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి వినతి పత్రం సమర్పించిన పోతుగల్లు సర్పంచ్..

**అక్షర విజేత : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి,27) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పో తుగల్లు గ్రామ సర్పంచ్ ఏలిగేటి తిరుపతి, ఉప సర్పంచ్ రేణికుంట్ల రవి, మరియు గ్రామ పెద్దలు భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రం సమర్పించినారు. వివరాల్లోకి వెళితే మా గ్రామము అభివృద్ధిలో వెనుకంజలో ఉంది డ్రైనేజీలు మంచినీటి సౌకర్యం బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మరియు కమ్యూనిటీ హాల్ కావాలని దయామయులైన మీరు మా గ్రామానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చినట్లు పోతుగల్లు సర్పంచ్ ఒక ప్రకటనలో తెలియజేశారు

# “మంచి నీళ్లు “తాగే అవకాశం ఉందా

డిజె ఎఫ్ డబ్ల్యూ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్.

వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** ఒకప్పుడు బయట నుంచి ఇంటికి రాగానే ముందుగా చేతులు, కాళ్లు కడుక్కొని ఆ తర్వాత ఇంట్లోకి వెళ్లేవాళ్లం. ఇప్పుడు అదంతా ఏం లేదు. చెప్పులతోనే లోపలికి వెళ్తున్నాం. చల్లటి మట్టికుండ నీళ్లను ఒకప్పుడు తాగేవాళ్లం. ఇప్పుడు ఎక్కడెక్కడో తిరిగి వచ్చి, మన ఇంట్లోనో లేకపోతే మరొకరి ఇంటికో వెళ్లి నీళ్లు తాగేస్తున్నాం. ఇంతకు ముందు గ్లాసును నోటికి తగిలించకుండా పైకి ఎత్తి నీళ్లు తాగడం తెలుసు. వేడి వేడి కాఫీని కూడా గ్లాసు పైకెత్తి తాగేవాళ్లం. దాన్ని మడి చాదస్తం అంటారు. కానీ ఇప్పుడేంటో గ్లాసును నోటికి తగిలించి ఎంగిలి చేసేస్తున్నాం. కాళ్లు కడుక్కోవాల్సిన అవసరం లేదు. చెప్పులు, బూట్లతోనే ఇంట్లో కూర్చుని మాట్లాడుకుంటున్నాం. నోట్లో పెట్టుకుని నీళ్లు తాగుతున్నాం. దుకాణాల్లో ప్లాస్టిక్ బాటిల్‌ను చేతికి ఇస్తారు. అందులోని నీళ్లను సగం తాగి బాటిల్?ను పక్కకు పారేస్తారు. ప్లాస్టిక్‌తో పాటు నీళ్లను కూడా చెత్తకుండలో నింపుతూ వెళ్తున్నాం. కొందరు మూత పెట్టరు. అక్కడ పడిపోయి నీళ్లు కారుతుంటాయి. ప్లాస్టిక్ బాటిల్ ఇప్పుడు మన నాగరికతలో భాగంగా మారిపోయింది. ప్రతి ఇంట్లో ఉండే బావి ఇప్పుడు లేదు. కాలనీ, అపార్ట్‌మెంట్‌లలో బావి అవసరం లేదనుకుంటున్నారు. నీళ్ల కనెక్షన్ ఎక్కడ నుంచి వస్తుందో అపార్ట్‌మెంట్ కొనుగోలు చేసే వ్యక్తి అడగడం లేదు. “వాటర్ బబుల్ కొనుక్కోండి” అంటారు. అందులో లేదా ప్లాస్టిక్ బాటిల్?లో–బిస్లరీ అంటున్నారు. అవి మంచి నీళ్లా మామూలు నీళ్లా ఏదో తెలియదు. ‘మంచి నీళ్లు’ అడగడమనే మాటే ఇప్పుడు తెలియదు. ఇప్పుడిదే సంస్కృతి, నాగరికత, సంస్కారం. ఒకప్పుడు చెరువు ఉండేది. దానికి కట్ట ఉండేది. ఆ కట్టను కాపాడుకునే దేవత ఉండేది, ఉంటుంది. మైసమ్మ కట్టని, గండి కట్ట మైసమ్మని, పోచమ్మని ప్రజలు పిలుచుకుంటుంటారు. ప్రస్తుతం చాలా చోట్ల చెరువు లేదు. కట్ట కూడా లేదు. కట్టమైసమ్మ మాత్రం ఉంది. దానికి పెద్ద గుడి కడుతున్నారు. పెద్ద పెద్ద కొత్త కార్లు కొనుక్కొని దానికి నిమ్మకాయలు మొదలైనవి కట్టి, గుమ్మడికాయలు పెట్టి, పూలహారాలతో అలంకరించి పూజారి పూజ చేస్తారు. దానికి టికెట్ ఉంటుంది. వాహన టికెట్ వేరే ఉంటుంది. అష్టోత్తర స్తోత్రం చేస్తారు దానికి ఇంకో టికెట్. వాటర్ బబుల్ కొనుక్కుని అందులోని మంచినీటితో చిలకరిస్తే పూజ అయిపోతుంది. కొత్త కారు సంగతి సరేసరి. అంతరిక్షానికి పంపే రాకెట్లు, ఉపగ్రహాలకు కూడా నిమ్మకాయలు, చింతకాయలు వగైరా కడతారు ఇంకా వివరాలు నాకు తెలియదు,ఎవరి నమ్మకాలు వారివి. తప్పేమీ లేదు. కానీ చెరువు మాయమైంది. ఉంటే మురికి అయింది, మురికి మూసి అయింది. ప్రతి చెరువు ప్రాంతంలో కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, పెద్ద పెద్ద మాల్–గోమాల్‌లు వచ్చాయి. ప్రభుత్వ కార్యాలయాలు కూడా కట్టేశారు. కట్టలు, గుళ్లు మిగిలాయి. కానీ చెరువు లేదు. అసలు ఇది వరకున్న చెరువే లేదు. కొత్త చెరువులు నిర్మిస్తారో లేదో తెలియదు. మన ఊరి చెరువులో నీళ్లు తాగం. తాగకూడదు. బావిలోని నీళ్లు మంచివి కాదంటున్నారు. మనకు మంచి నీళ్లూ లేవు. మంచి వాళ్లూ లేరు. రాజ్యాంగం మాత్రం మంచిదే. రాజ్యాంగాన్ని అమలు చేసే ముఖ్యమంత్రులు, ప్రధానులు కూడా మంచి వాళ్లే అంటారు. కానీ రాజ్యం ఏది ప్రజాస్వామ్యం ఏది ఓట్లు వేసే జనమేరి దొంగ ఓట్లను ప్రశ్నించే వారెవరు మంచి నీళ్లు, గాలి, మన పర్యావరణం–ప్రాథమిక హక్కులు పర్యావరణ విధులు: ఆర్టికల్ 48ఏ ప్రకారం, పర్యావరణాన్ని రక్షించడం ప్రభుత్వ బాధ్యత. అలాగే ఆర్టికల్ 51ఏ జీ, ప్రకారం, సహజ వనరులను కాపాడటం ప్రతి పౌరుడి ప్రాథమిక విధి..

**ఆర్టికల్ 21 జీవించే హక్కు:** గౌరవప్రదమైన జీవితం అంటే కేవలం బ్రతకడం మాత్రమే కాదు,పరిశుభ్రమైన గాలి, నీరు, ఆరోగ్యకరమైన పర్యావరణం లేకుండా అది సాధ్యం కాదు.. డిజె ఎఫ్ డబ్ల్యూ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.



# రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థానం పిలుపు

త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి రానున్న గోటి తలంబ్రాలు

త్వరలోనే గ్రామ, గ్రామాన మొగనున్న రామనామం

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్రం నుండి గోటి తలంబ్రాలు అందించే బాధ్యత సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకు బాధ్యతను భద్రాచలం దేవస్థానం కల్పించింది. దీనికి సంబందించిన 3క్వింటాళ్ల గోటి తాళంబ్రాలు శ్రీరామనవమికి భద్రాచల సీతారాముల కల్యానానికి అందించాలి. గోటితో ఒలిచిన తలంబ్రాలు వాడడం ఆనవాయితీ. దీనికి సంబందించిన వడ్లను తీసుకపోవడానికి 3రోజుల్లో భద్రాచలం రావాల్సింది భద్రాచలం ఆహ్వానం పంపిందని సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భక్తితో భద్రాచలం దేవస్థానం అందించే వడ్లను తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది భక్తులచే రామనామ స్మరణ చేయించి ఒలిపించి శ్రీరామనవమికి భద్రాచలం అందిస్తానని తెలిపారు. భక్తులందరు గోటి తలంబ్రాలు మా గ్రామానికి ఎప్పుడు వస్తాయా అని వేయి కండ్లతో ఎన్నో గ్రామాలు ఎదురు చూస్తున్నాయని తెలిపారు. 4వ సారీ భద్రాచలంలో స్థానం దక్కడం మా అదృష్టం అన్నారు.



# అర్హులైన ప్రతీ దివ్యాంగుడికి ప్రజాప్రభుత్వం అండగా ఉంటుంది

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...

**అక్షర విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి 27) :** అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన అర్హులైన దివ్యాంగులకు ఎలక్ట్రికల్ స్కూటీలు, విద్యార్థులకు ల్యాప్ టాప్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు, పెన్షన్లు, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దివ్యాంగులు స్వావలంబనతో గౌరవంగా జీవించేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దివ్యాంగుల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హత కలిగిన ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. యాదవకాలనీలో కొత్త విద్యుత్ లైన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే... భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని యాదవకాలనీ 5వ వార్డు లో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్విచ్చాన్ చేసి ప్రారంభించారు.





# జాతరకు వచ్చే భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు



ఉచిత ఆరోగ్య శిబిరం





**అక్షర విజేత: హన్మకొండ/అగ్రంపహాడ్ :** మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంతకుముందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసామన్నారు. జాతర వచ్చే భక్తులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. భక్తుల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విష్ణుపురి కాలనీ లో ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవములు

బ్రహ్మోత్సముల లో పాల్గొన్న తుంగతుర్తి రవి..

**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి లోని విష్ణుపురి కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు25 జనవరి నుండి 27 జనవరి 2026 వరకు భక్తుల భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో విష్ణుపురి కాలనీతో పాటు లేక్ వ్యూ కాలనీ, హ్యాపీ హోమ్స్, ఆర్టీసీ కాలనీ, సాయి ఐశ్వర్య కాలనీ, సత్యనారాయణపురం కాలనీ, సాయి ప్రియ కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ప్రత్యేకంగా పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2007 సంవత్సరం నుండి భక్తుల సహకారంతో నిరంతరంగా జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతి యేటా అన్నదానం నిర్వహిస్తున్న కృష్ణ మూర్తి కి కృతజ్ఞతలు తెలుపిన తుంగతుర్తి రవి, అలాగే ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక భావనకు ప్రతీకగా ఈ బ్రహ్మోత్సవాలు నిలుస్తున్నాయని అన్నారు. ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణలో రామ్ గోపాల్ రావు, అమర్,యాదగిరి, రవి, బి.బాబురావు,నాగేశ్వర్ రావు, దాసు, శ్రీశైలం,సతీష్, రమేష్,సాయిరెడ్డి, అనిల్ మరియు యువకులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్ల పరిశీలన

**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు, కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులకు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నోటిఫికేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ల వారీగా నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అభ్యర్థులు వచ్చే మార్గం వెళ్లే మార్గం వేరువేరుగా ఉండాలని, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు.

# ఎల్లబోయిన సైదులు మృతి పార్టీకి తీరని లోటు

హుజూర్నగర్ మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి

మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ శాఖాధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు ఎల్లబోయిన సైదులు అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే హుజూర్నగర్ మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సైదులు భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ. సైదులు మరణం పార్టీకి తీరని లోటని, క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ కీసర ఈశ్వర్, పెండెం వినోద్, మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ బాలు నాయక్, మాజీ వార్డు సభ్యులు నాగేందర్ తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన సర్పంచ్





**అక్షరవిజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో పారిశుద్ధ్య పనులలో భాగంగా మంగళవారం మోరీలు తీయడం,చెత్తను తొలగించడం జరిగింది. ఈ పనులను సర్పంచ్ బలమ్మోళ్ల రాధాతుకారం,ఉప సర్పంచ్ శివకుమార్,పంచాయతీ కార్యదర్శి శివశంకర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ బలమ్మోళ్ల రాధాతుకారం తెలిపారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

భూమి పూజ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం కు అధిక ప్రాధాన్యత ఇస్తుంది





**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని రాజపేట యందు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో చదువుతోపాటు ,అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చేసే కేంద్రంగా నిలుస్తుందన్నారు. పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నామని, మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

షెడ్యూల్ విడుదలతో ఎన్నికల కోడ్ అమలు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత,పాపన్నపేట :** మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జనవరి 28 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని, 30న చివరి తేదీగా నిర్ణయించారని తెలిపారు. 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 1న అభ్యంతరాల స్వీకరణ, 2న వాటిపై పరిష్కారం, 3న నామినేషన్ల ఉపసంహరణతో పాటు తుది అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని చెప్పారు. ఫిబ్రవరి 11న పోలింగ్, అవసరమైతే 12న రీపోలింగ్, 13న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందని వివరించారు. ఎన్నికలు ముగిసేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్?డీఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం






రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాశీగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

**అక్షర విజేత ఖమ్మం:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు.

**ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ**

చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్, మధిర తహసీల్దార్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు



పాల్గొన్నారు.

# అయనది దొంగ దీక్ష

కంటోన్మెంట్ పై అవగాహన లేదు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ విలీనం అంశంపై రాజకీయ వాగ్వాదం కొనసాగుతోంది. కంటోన్మెంట్ బీజేపీ నాయకుడు, బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపడుతున్న దీక్షలను "దొంగ దీక్షలు"గా అభివర్ణిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని ఆరోపించారు. కంటోన్మెంట్?కు ప్రత్యేక గుర్తింపు ఉందని, భద్రతా పరంగా ఆర్మీ నిబంధనలు అమల్లో ఉంటాయని, బహుళ అంతస్తుల భవనాలు లేకపోవడంతో పచ్చదనం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. ఆర్మీ భూముల్లోని ప్రభుత్వ స్థలాలపై కన్నేసి విలీనం నాటకం ఆడుతున్నారని విమర్శించారు. జిహెచ్ఎంసీలోనే వసతుల లోపం, ఉద్యోగుల జీతాల సమస్యలు, కాంట్రాక్టర్ల బిల్లుల బకాయిలతో ఇబ్బందులు ఉన్నప్పుడు ప్రశాంతంగా ఉన్న కంటోన్మెంట్?ను జిహెచ్ఎంసీలో విలీనం చేయడం వల్ల ప్రయోజనం ఏమిటో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బహుళ అంతస్తుల పేరుతో వ్యాపార సముదాయాలు నిర్మించి కమిషన్లు దండుకోవడం, భూముల కబ్జాలకు ప్రయత్నాలు జరుగుతాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇతర నియోజకవర్గాల్లాగే కంటోన్మెంట్?కూ సమానంగా నిధులు కేటాయించాలని సూచించారు. సర్వీస్ ఛార్జీల విషయంలో రాష్ట్ర--కేంద్ర ప్రభుత్వాల మధ్య లెక్కల భేదాలే ఆలస్యానికి కారణమని, వాటిని సాధించేందుకు బీజేపీ కృషి చేస్తోందన్నారు. గతంలో టిపిటి ఛార్జీల కోసం కోర్టుకు వెళ్లి రూ.100 కోట్లు తెప్పించామని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో ధర్నాలు చేసి సర్వీస్ ఛార్జీలు సాధించాలంటూ సవాల్ విసిరారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు బస్తీ బాట కార్యక్రమాలు చేపడతామని రామకృష్ణ తెలిపారు.

# వివిధ రూపాల్లో కొనసాగనున్న కంటోన్మెంట్ విలీన పోరాటం

రిలే నిరహార దీక్ష ముగింపులో ఎమ్మెల్యే శ్రీగణేష్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్ష మంగళవారం ముగిసింది. దీక్ష చివరి రోజున తెలంగాణ ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, పృథ్వీ చౌదరి, బీఎస్పీ నాయకుడు రాజేందర్ తదితరులు దీక్షా శిబిరానికి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలు, మేధావులు, కళాకారులు, ప్రజా సంఘాల విస్తృత మద్దతుతో ఈ ఉద్యమానికి భారీ స్పందన లభించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే నామినేటెడ్ విధానానికి వ్యతిరేకంగా ఈ పోరాటం కొనసాగుతుందని, భవిష్యత్తులో మరింత విస్తృత రూపంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. దేశ స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణ రాష్ట్ర సాధనలాగే ప్రజా మద్దతుతో దీర్ఘకాలిక ఉద్యమాల ద్వారానే లక్ష్యాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ నిరాహార దీక్షతో కంటోన్మెంట్ సమస్య రాష్ట్ర, జాతీయ స్థాయిలో చర్చకు వచ్చిందని, ఇది ప్రజల తొలి విజయమని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే విలీన ప్రక్రియ ప్రారంభించాలని, స్థానిక ఎంపీ కూడా ఈ అంశాన్ని కేంద్ర దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

# పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వంగూరి వెంకటేష్ ఏకగ్రీవ ఎన్నిక




**అక్షర విజేత ఖమ్మం:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఉద్యమల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో జనవరి 23, 24, 25 తేదీలలో విప్లవోత్సాహ వాతావరణంలో అట్టహాసంగా జరిగి విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభల్లో పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వంగూరి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్?లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ

తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంపై చూపిస్తున్నది సవితి ప్రేమ మాత్రమేనని, ఆచరణలో మాత్రం విద్యను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ప్రతి బడ్జెట్లో విద్యారంగానికి అతి తక్కువ శాతం నిధులు కేటాయిస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేయడం పాలకుల ద్రోహమని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల పాలనా గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రత్యేక విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం తెలంగాణ ప్రభుత్వ విద్యారంగ నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా విద్యారంగ సమస్యలు ఎలా పరిష్కరించబడతాయని, ఇది విద్యార్థి లోకాన్ని మోసం చేయడమేనని మండిపడ్డారు. విద్యను కార్పొరేట్ సరుకుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాకు యూనివర్సిటీ సాధనతో పాటు, దేశవ్యాప్తంగా ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి, యూనివర్సిటీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి--యువజన లోకాన్ని సమరానికి సిద్ధం చేస్తామని అన్నారు. పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ, పెరుగుతున్న మతోన్మాద--ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులను ఐక్యం చేసి ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై పి.డి.ఎస్.యూ తో పాటు వామపక్ష విద్యార్థి సంఘాలతో ఐక్య పోరాటాలు నిర్మించి, విద్యార్థి ఉద్యమాన్ని కొత్త దశకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్



**అక్షర విజేత ఖమ్మం :** 8 వ డివిజన్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్ లో గణతంత్ర దినోత్సవం రోజున డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకం ద్వారా లబ్ధిదారులు సావిత్రి ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో ఈరోజు సైదులు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ నిరుపేద సొంతింటి కళ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు.ప్రస్తుతం మొదటి విడతలో దాదాపు ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయి. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఏప్రిల్ మాసంలో నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాని వారు ఎవరు అధైర్యం పడాల్సిన అవసరం లేదని అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని, ఇది నిరంతరం ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సావిత్రి గారు సైదులు కి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కొత్తపల్లి పుష్ప,భూక్యా హరికిషన్ నాయక్, కోట మహేష్,భూక్యా వెంకన్న, నారాపోగు సుదర్శన్, రాంబాయి,చంద్రమౌళి, రంజాన్, సావిత్రి, మైబు తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కు రేషన్ డీలర్ల అభినందన..**

అక్షరవిజేత మామడ: డెబ్బై ఏడవ గణతంత్ర వేడుకల్లో మండల తహసీల్దార్ శ్రీనివాస్ రావు జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్, ఆర్డీఓ రత్నకల్యాణి చేతుల మీదుగా తను చేసిన సేవలకు గాను ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా మండల రేషన్ డీలర్ల సంఘం తరపున మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు షేక్ మౌలానా, కార్యదర్శి రామగౌడ్,కోశాధికారి చిన్నయ్య తదితరులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# పాపన్నపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా నీరడి వెంకటేశం



నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన ప్రజాప్రతినిధులు



**అక్షరవిజేత, పాపన్నపేట :** పాపన్నపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా అబ్లాపూర్ సర్పంచ్ నీరడి వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధిలోని లక్ష్మీనగర్ ఎస్ ఆర్ గార్డెన్ లో మండలంలోని సర్పంచులు మంగళవారం సమావేశమై మండల సర్పంచ్ ల ఫోరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా నీరడి వెంకటేశం (అబ్లాపూర్), ఉపాధ్యక్షులు గా విజయదుర్గ (నాని) (లక్ష్మీనగర్ ), ఎర్ర వెంకయ్య (యేసు) (పొడిచనపల్లి), సాయిరెడ్డి (రామతీర్థం), ప్రధానకార్యదర్శి గా పాశం సిద్దిరాంరెడ్డి (గాంధారిపల్లి), కోశాధికారి గా నిమ్మనగారి సిద్దప్ప (కొత్త- లింగాయిపల్లి), జాయింట్ సెక్రెటరీ గా పాతులోతు శంకర్(నర్సింగరావు పల్లి తాండా), కార్యవర్గ సభ్యులుగా గుండుగారి అనిత(శేరిపల్లి), పిట్ల నాగరాజు (ముద్దాపూర్), పాపగారి రాణమ్మ రమేష్ యాదవ్( సీతానగర్) లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికయిన మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులతోపాటు కార్యవర్గాన్ని మండలంలోని పలువురు సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగన్నగారి మల్లప్ప,వివిధ పార్టీల నాయకులు తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# క్రీడాకారుడు వినోద్ కు క్రికెట్ కిట్ అందజేసిన గ్రామ యువకులు




**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి:** సౌత్ జోన్ లేవల్లో జరిగే క్రికెట్ టోర్నమెంట్ కు గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన వినోద్ ఎంపికయ్యాడు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ తరపున మైసూర్ లో జరిగే టోర్నీ లో పాల్గొనడానికి వినోద్ కు ప్రాక్టీస్ చేయడానికి క్రికెట్ కిట్ లేకపోవడంతో బుద్దారం గ్రామానికి చెందిన యువకులు హనుమంతు, అశోక్, నరేష్, శివంజ, జానకి రాముడు, రామకృష్ణ, రాకేష్, ప్రవీణ్, భాస్కర్,శ్రీను, శంకర్ లు కలసి దాదాపు 21 వేలు చందాలు వేసుకొని ఇప్పించడం జరిగింది.. ఈ సందర్భంగా తనకు ప్రోత్సహించి క్రికెట్ కిట్ బహుకరించిన వారికి వినోద్ కృతజ్ఞతలు తెలిపారు..

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ రాజ్




**అక్షరవిజేత,పాపన్నపేట :** మెదక్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు రేషన్ డీలర్ల అభినందన..




**అక్షరవిజేత మామడ:** డెబ్బై ఏడవ గణతంత్ర వేడుకల్లో మండల తహసీల్దార్ శ్రీనివాస్ రావు జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్, ఆర్డీఓ రత్నకల్యాణి చేతుల మీదుగా తను చేసిన సేవలకు గాను ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా మండల రేషన్ డీలర్ల సంఘం తరపున మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు షేక్ మౌలానా, కార్యదర్శి రామగౌడ్,కోశాధికారి చిన్నయ్య తదితరులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# దత్తాయిపల్లి గ్రామంలో పులి దాడిలో రెండు ఆవులు మృతి



**అక్షరవిజేత,తుర్కపల్లి :** దత్తాయిపల్లి గ్రామంలో నిన్న పులి దాడిలో శ్రీశైలం కు చెందిన రెండు ఆవులు తప్పిపోయాయి. కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వచ్చిన ఎనిమల్ ట్రాకర్స్ టీం ఆ ఆవులను పులి చంపి తిన్నట్టు గుర్తించింది. ట్రాప్ కెమెరాల్లో పులి చిక్కింది.కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వచ్చిన ట్రాకర్స్ టీం పులిని గుర్తించే పనిలో నిమగ్నం. ఆ పులి బరువు సుమారు 300 కేజీల వరకు ఉండవచ్చని అంచనా రాళ్ళ జనగాం,తిమ్మాపూర్ ప్రాంతాల నుంచి దత్తాయిపల్లికి వచ్చినట్టు తెలుస్తోంది. రెండు పులులు ఉన్నాయా లేక ఒకటేనా అనే అనుమానం వ్యక్తమవుతోంది.ప్రజల్లో భయం గుప్పిట్లో ఉంది. మూగజీవులపై దాడులు చేస్తున్న పులి వల్ల రైతు కుటుంబాలు ఆవులను కోల్పోయి దిగ్భ్రాంతులు. అటవీశాఖ అధికారులు పులిని తొందరగా పట్టి భద్రపరచాలని, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం బోధన్ మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం విజయ మేరీ పాఠశాలలో అనువుగా ఉన్న ఆయా విభాగాల గదులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఇతర అధికారులతో డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సాఫీగా జరిగేలా, అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రిపోలింగ్ కు ఆస్కారం ఉండకూడదని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ విఠల్, సంబంధిత అధికారులు ఉన్నారు

# సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

### గామల జట్లు క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలి

### ఎంపీడీవో విక్రమ్



**అక్షర విజేత గజ్వేల్ :** సీఎం కప్ లో భాగంగా మర్కూక్ మండల స్థాయి క్రీడా పోటీలను ఫిజికల్ డైరెక్టర్లు రజినీ,స్వామి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ నీలా దేవి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.అండర్ 18జూనియర్ వాలీబాల్ అండర్ 18జూనియర్ ఖో-ఖో కబడ్డీ,చెస్ అట్లెటిక్స్ ఈ క్రీడా పోటీలు జనవరి 29వ తేదీ నుండి 30వ తేదీ వరకు రెండు రోజుల పాటు మర్కూక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడతాయని సీఎం కప్ మండల కమిటీ చైర్మెన్ మండల అభివృద్ధి అధికారి విక్రమ్,కన్వీనర్ మండల విద్యాధికారి వెంకటరాములు తెలిపారు.29వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని,గ్రామ పంచాయతీ స్థాయిలో గెలుపొందిన జట్లు సూచించిన వేదికకు తప్పనిసరిగా హాజరై ఈ పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొననున్న సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్ లను తమ గ్రామ జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా చూడాలని కోరారు.

# మానవత్వ చాటుకున్న లోయపల్లి 3వ వార్డు కొర్ర బాలు నాయక్

### చదువుకున్న పాఠశాలపై మమకారం 20 వేలతో సీసీ కెమెరాలు ఏర్పాటు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తాను చదువుకున్న బడికి ఏదో ఒకటి చేయాలన్న సంకల్పంతో, మంచల్ మండలం లోయపల్లి గ్రామ మూడో వార్డు సభ్యుడు కొర్ర బాలు నాయక్ తన ఉదారతను చాటుకున్నారు. లోయపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భద్రత దృష్ట్యా తన సొంత నిధులు రూపాయలు 20,000/- వెచ్చించి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. కొర్ర బాలు నాయక్ ప్రాథమిక విద్యను ఇదే లోయపల్లి ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో, పాఠశాల ఆవరణలో నిఘా పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. గత కొంతకాలంగా పాఠశాలలో నెలకొన్న భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక కెమెరాలను అమర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేను ఈ స్థాయికి రావడానికి పునాది వేసిన నా పాఠశాలకు సేవ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. విద్యార్థులు సురక్షితమైన వాతావరణంలో చదువుకోవాలనే లక్ష్యంతోనే ఈ కెమెరాలను ఏర్పాటు చేశాను. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను," అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లోయపల్లి గ్రామ సర్పంచ్ రఘురామ్, ఉపసర్పంచ్ బొడ్డుపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండేటికర్ మహేందర్ జి, మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారింగు జంగయ్య, దండేటి రామచంద్ర, గ్రామ శాఖ అధ్యక్షులు శివ శంకర్, జానయ్య, 8 వ వార్డు సభ్యులు నూతన గంటి వెంకటేష్, 12 వ వార్డు మెగావత్ బిచ్చి సేవ్య నాయక్, బాయ్ కాడి శంకర్, వార్డు మెంబర్ కొర్ర లింగ నాయక్, లోయపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయుని బృందం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఎదుట ఉద్యోగుల సమ్మె




### ఐదు రోజుల పని విధానం తక్షణమే అమలు చేయాలని డిమాండ్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులకు 5 రోజుల పని విధానం అమలు చేయాలని తమ న్యాయమైన డిమాండ్ తో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు బ్యాంక్ ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. మంగళవారం నగరంలోని ప్రగతినగర్ శాఖ ఎస్ బిఐ వద్ద బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్చి 2024లో జరిగిన 12వ వేతన సవరణ చర్చల సందర్భంగా ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ డిమాండ్ ను అంగీకరించి ఒప్పందం చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోక పోవడం వల్ల బ్యాంక్ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో సిబ్బంది కొరత, అధిక పని భారం, లక్ష్యాల ఒత్తిడి, డిజిటలైజేషన్ పేరుతో పెరుగుతున్న బాధ్యతలు ఉద్యోగులపై తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పని వ్యక్తిగత జీవన సమతుల్యత కల్పించాల్సిన అవసరం అత్యవసరంగా మారిందన్నారు. ఇప్పటికే ఆర్ బిఐ, ఎస్ఈబిఐ, ఎల్ఐసి, నాబార్డు, ఐఆర్ డీఏ తదతర ఆర్థిక సంస్థల్లో వారానికి 5 రోజుల పని విధానం అమలులో ఉండగా, బ్యాంకు ఉద్యోగులకు మాత్రం దీనిని అమలు చేయకపోవడం అన్యాయమని యూఎఫ్ బీయూ స్పష్టం చేస్తోందన్నారు. 5 రోజుల పని విధానం తక్షణమే అమలు చేయాలని, ఐబీఏతో కుదిరిన ఒప్పందాలను గౌరవించి అమలు కోసం, బ్యాంకు ఉద్యోగుల పని భారం తగ్గించాలనే డిమాండ్ల సాధన కోసం సమ్మె అనివార్యమైంది. ప్రజలు, ఖాతాదారులు ఈ ఉద్యమానికి సహకరించి బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి మద్దతు ఇవ్వాలని యూఎఫ్ బియూ విజ్ఞప్తి చేస్తోంది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ యూఎఫ్ బీయు, ఎన్ సీబీ రమేష్, ఎఐబీఓఎస్ నాయకులు రాజు, సింగరావు, గురునాథ్, ప్రమోద్, ఎఐబీఈఏ నాయకులు మనోజ్ సింగ్, ఇతర బ్యాంక్ అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ధర్నాలో ఇఫ్ట్ భూమన్న, ఎఐటియూసి నాయకులు ఓమయ్య, పదవి విరమణ పొందిన ఉద్యోగులు శ్రీధర స్వామి, వంశీ, ఓంకార్, క్రాంతి, జగన్, ఉదయ్, అన్వేష్, రాధా, మేఘన, శ్రుతి, నిశికాంత్, నాగభూషణం, కిషన్ రావు తదితరులున్నారు.

# అంబం కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ మండలం అమ్దాపూర్ లో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్, బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి వ్యక్తులు ఏ ఒక్కరిని కూడా లోనికి అనుమతించకూడదని, విద్యార్థినులను వారి తల్లిదండ్రులు వస్తేనే వారి వెంట ఇంటికి పంపాలని హితవు పలికారు. తరచూ ఇంటికి వెళ్ళే బాలికల విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వారు పదేపదే ఎందుకు వెళ్తున్నారు అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. ఇటీవలే బాన్సువాడ మండలం బోర్లం ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన సంగీత అనే 8వ తరగతి విద్యార్థిని నిర్వాహకుల అజాగ్రత్త వల్ల ప్రమాదం బారిన పడి మృతి చెందిందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా సంఘటనలకు ఆస్కారం లేకుండా బాలికల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అంతకుముందు 8వ తరగతి క్లాస్ రూంను కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పాఠాలు బోధించి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు అందించారు. చక్కగా చదువుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కాగా, పాఠశాల చుట్టూ తక్షణమే ప్రహారీ గోడ నిర్మాణం జరిపించాలని, ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చి వేయించాలని, విద్యుత్ వైరింగ్ సరి చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్ కేటాయిస్తామని అన్నారు. వంటగది, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, ఎంఈఓ నాగయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హిమబిందు తదితరులు ఉన్నారు.

# జిల్లా ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



వైద్య అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి



**అక్షర విజేత, తాండూరు :** తాండూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి తాండూర్ పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందిస్తున్న సేవల గురించి సిబ్బందికి తగు సూచనలు చేస్తూ, రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని వారి వారి విధులను సేవా దృక్పథంతో నిర్వహించాలని సూచించారు. అనంతరం ఎం సి హెచ్ హాస్పిటల్ సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను మరియు న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ ను తనిఖీ చేశారు. అక్కడ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను , వారు నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ పోషకాహార లోపంతో వచ్చే చిన్నారులకు వారి శరీర బరువును సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి అనుగుణంగా వైద్య సిబ్బంది పనిచేసి వారికి తగిన పోషకాహారం అందించాలని, ఆ పిల్లలతో పాటు ఉన్న తల్లిదండ్రులకు వారి దినసరి కూలి నష్టపోకుండా వారు ఆసుపత్రిలో సాధారణ స్థితికి రావడానికి ఉన్నన్ని రోజులు వారికి డైలీ వేజెస్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికప్పుడు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని, వారి వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని లేనియెడల క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు డిప్యూటీ డెమో శ్రీనివాసులు, ఆస్టిన్ మలేరియా ఆఫీసర్ సత్యం, యచ్ ఇ సువర్ణ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సాఫీగా నిర్వహించాలి



కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం దిశా నిర్దేశం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎలాంటి అవాంతరాలు, లోటుపాట్లకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, సాఫీగా జరిపించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీ.జీ.పీ శివధర్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్?లకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని అన్నారు. జిల్లాలో నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు ఉన్నాయని, మొత్తం 146 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ బుధవారం నుండి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు వీలుగా ఆయా మున్సిపాలిటీల పరిధిలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిజామాబాద్ నగరం, బోధన్ పట్టణాలలో ఎన్నికల భద్రత విషయంతో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. నోడల్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించాలని, మున్సిపల్ పట్టణ పరిధిలో రాజకీయ పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర ప్రచార సామాగ్రిని తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. నామినేషన్ సెంటర్లలోని అన్ని గదులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కామారెడ్డి ఇంచార్జి అదనపు కలెక్టర్ మధుమోహన్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, కిరణ్మయి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు..!



**అక్షర విజేత: హన్మకొండ :** పరకాల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణను సోమవారము సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు చైర్మన్ నరేంద్ర ఫఠక్ మర్యాదపూర్వకంగా ఆయన గృహములో కలిసినారు. ఈ సందర్భంగా నరేంద్ర ఫఠక్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ కు రామకృష్ణ చేసిన సేవలను కొనియాడారు. అనంతరము ఆయనను శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పలువురు లైన్స్ క్లబ్ సభ్యులు ఆయన సేవలకు జ్ఞాపకార్థంగా జ్ఞాపకను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ సభ్యులు సంజయ్ సింగ్ , హలో కుమార్ జా, వివేకనందు జా, విజస్ , దేవేందర్ సింగ్ , నవీన్ చా , రాజేష్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివగంగా రాజరాజేశ్వరి జాతర ఏర్పాట్లను పరిశీలించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





### అభివృద్ధి పనులకు నిధులకు కొరత లేకుండా చూస్తాం కె ఎల్ ఆర్

### శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తాం ఆలయ చైర్మన్ అల్లే కుమార్

**అక్షర విజేత మహేశ్వరం :** భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: ఛైర్మన్ తో లక్ష్మారెడ్డి మహేశ్వరం పట్టణంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాన్ని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సందర్శించారు. త్వరలో జరగనున్న, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల,ఏర్పాట్లను ప్రభుత్వం తరపున పరిశీలించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఆలె కుమార్, ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం సహా ఇతర నిర్మాణాలు చకచకా జరుగుతున్నాయని కేఎల్ఆర్, కొనియాడారు. ఆలయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎస్డిఎఫ్,దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి నిధులను కిచ్చెన్నగారి సహకారంతో వచ్చాయని ఆలయ ఛైర్మన్ ఆలె కుమార్ తెలిపారు. మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉండే అయ్యప్ప భక్తులకు కొత్త సన్నదానం కట్టుకునేందుకు సహకరిస్తానని కేఎల్ఆర్ , హామీ ఇచ్చారు. శ్రీ శివగంగా రాజరాజేశ్వరి దేవి ఆలయంతో పాటు అక్కన్న- మాదన్న ప్రాంగణాలను తిర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ శ్రీ దురిశెట్టి అనుదీప్ ఐఏఎస్ కు టీజీవోస్ డైరీ అందజేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు





**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2026 డైరీ ని జిల్లా కలెక్టర్ దురిసెట్టి అనుదీప్ ఐఏఎస్ కి అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి మరియు కార్యవర్గ సభ్యులు అందజేయడం జరిగింది. జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్ లో ని అభివృద్ధి కార్యక్రమాలను డైరీలో ప్రచురించినట్లు జిల్లా అధికారుల వివరాలను మరియు ఉద్యోగులకు అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులను ప్రచురించడం జరిగిందని వివరించారు. ఐ డి ఓ సి లోని జిల్లా జిల్లా అధికారులైన సన్యాసయ్య కి డి ఆర్ డి ఓ, రాంబాబు కి జిల్లా పంచాయతీరాజ్ అధికారి, శ్రీమతి చైతన్య జైని డిఇఓ, నవీన్ బాబు ఎస్సీ కార్పొరేషన్, గుడి కందుల జ్యోతి డిప్యూటీ డైరెక్టర్, కే చందన్ కుమార్ సివిల్ సప్లై అధికారి, ఏం వి మధుసూదన్ ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి, మహమ్మద్ ముజాహిద్ మైనారిటీ అధికారి, జి శేఖర్ రెడ్డి మిషన్ భగీరథ సూపరిండెంట్ ఇంజనీర్, డి పుష్పలత వై వాణిశ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎం యాకోబ్ పర్యవేక్షక ఇంజనీర్ ఆర్ అండ్ బి, ఎన్ విజయలక్ష్మి డిప్యూటీ డైరెక్టర్, డి శ్రీనివాసులు అసిస్టెంట్ డైరెక్టర్ , యు మహేష్ బాబు జిల్లా పంచాయతీరాజ్ అధికారి, గుర్రాల వెంకటరెడ్డి సూపర్డెంట్ ఇంజనీర్, డాక్టర్ విజేత వేల్పుల డిప్యూటీ డైరెక్టర్, డి పుల్లయ్య వ్యవసాయ అధికారి, మహమ్మద్ అబ్దుల్ అలీ జిల్లా మార్కెటింగ్ అధికారి, జి నాగేందర్ రెడ్డి ఎక్సైజ్ సూపరెండెంట్, మరియు వివిధ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులకు మరియు గెజిటెడ్ అధికారులకు డైరీ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ డాక్టర్ పి విజయ్ కుమార్, హెచ్ఎంఎస్ అసోసియేషన్ అధ్యక్షులు రాయల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి..!





**అక్షర విజేత:హన్మకొండ :** మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ , 16వ డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు గ్రేటర్ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్?పాయ్ లతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అంతకముందు కట్టమల్లన్న మల్లికార్జున స్వామీ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. 16వ డివిజన్ కీర్తి నగర్ లో వాసవి మాతా కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. జాన్ పాకలో సి.సి రోడ్డు తో పాటు సి.సి డ్రెయిన్ నిర్మాణ పనులకు అయన శంకుస్థాపన చేశారు.15వ డివిజన్ గొర్రెగుంట లో సీసీ రోడ్డు , సిసి డ్రెయిన్ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. పోతరాజు పల్లి గ్రామంలో వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన, మొగిలిచర్ల గ్రామంలో సి.సి రోడ్డు, అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ విద్యార్థులకు





### సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన సిఐ సీతారాం

**అక్షర విజేత మహేశ్వరం :** విజిబుల్ అండ్ కమ్యూనిటీ పోలీసింగ్? కే. సీతారాం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , గుడూర్ గేట్ వద్ద ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డయల్ 112 వినియోగం, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళలకు సంబంధించిన నేరాలు వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆపత్కాల పరిస్థితుల్లో డయల్ 112కి ఎలా సమాచారం ఇవ్వాలి, సైబర్ నేరాల నుంచి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, పోక్సో చట్టం ద్వారా చిన్నారులకు కలిగే రక్షణ, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు , అలాగే, మహిళల భద్రతకు పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థినులు సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

### డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు

**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్,తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు సంగాపూర్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 05 గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి 03 గురికి 30,000/- రూపాయల జరిమానా, మరో ఇద్దరికి జైలు శిక్ష విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 05 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 25,000జరిమానా విధించారు.

**ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ**

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల




నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ ముందు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. నడిపినచో ఒక్కొక్కరికి 5000రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# చెరువుల సుందరీకరణ పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని చెరువుల సుందరీకరణ పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హెచ్ఎండిఏ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చెరువుల్లోకి విలీనం అవుతున్న మురుగు నీటిని ముందుగా నాళాలు నిర్మించి డైవర్ట్ చేసి, ఆ తర్వాత సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చందనం చెరువు, పెద్ద చెరువు, జల్పల్లి చెరువు, రావిర్యాల చెరువుల సుందరీకరణ పనుల కోసం హెచ్ఎండిఏ నిధుల నుండి ఒక్కో చెరువుకు రూ.3 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. పనులు చేపట్టే ప్రాంతాల్లో నాణ్యతకు పూర్తి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే, స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# సిరిగిరి పురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ సన్మానం




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామ యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ 2019 నుంచి 2024 వరకు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామానికి మండల, జిల్లా, జాతీయ, అవార్డులు పొందిన సందర్భంగా నన్ను గుర్తించి భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగింది. యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మాజీ సర్పంచ్ కాసుల సురేష్,



# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవం

### దేవాలయ ధర్మ కర్తల సభ్యులు తుంగ రాంరెడ్డి సత్యనారాయణ రెడ్డి




**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లోని జనచైతన్య కాలనీ ఫేస్1 మహాలక్ష్మి రెసిడెన్స్ దగ్గరలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి రెండు రోజులుగా ధర్మకర్తల ఆధ్వర్యంలో పూజలు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు.మంగళవారం తెల్లవారుజామున తల్లికి పంచామృత అభిషేకం అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్దమ్మతల్లినీ భక్తులు కోరుకున్న కోరికలను నెరవేరుస్తుందని అమ్మవారి దీవెనలు భక్తులకు ఎల్లవేళలా ఉంటాయని భక్తులు ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రతి శనివారం దేవాలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మ కర్తల సభ్యులు తుంగ రాంరెడ్డి సత్యనారాయణ రెడ్డి సుమన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇంద్రా రెడ్డి సికిందర్ రెడ్డి వీరితోపాటు మహా లక్ష్మీ రెసిడెన్స్ కాలని లోని ప్రజలు అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాలగౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు సన్మానం



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామసర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, లతో పాటు గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ లకు గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎల్లమ్మ తల్లి (రేణుక మాత) ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్, వైస్ ప్రెసిడెంట్ అనుపురం సత్యనారాయణ గౌడ్, కోశాధికారి నేరెళ్ల గంగాధర్, మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణగౌడ్, నాయకులు పోతవేణి రాజేందర్ గౌడ్, సుంకిశాల సత్తయ్య, ప్రభాకర్ గౌడ్, ప్రదీప్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వేణుగౌడ్, రాజా రమేష్, చంద్రకంటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాషన్ రంగవల్లిక బంజారా అల్లిక





దుస్తులంటే నాగరికత. ఆ దుస్తులే అస్తిత్వ పతాకలు. రంగులే అభిరుచుల వ్యక్తీకరణ. ఆహార్యమే గుర్తింపు, గౌరవం, వారసత్వం. అవన్నీ కోల్పోతే పరాయీకరణే. రంగురంగుల హంగులు ఉండే వస్త్రశ్రేణితో అలరించిన నిన్నటి తరం బంజారాలు.. కాల ప్రవాహంలో తమ ఆహార్యాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో గతించిన వైభవాన్ని తిరిగి తీసుకురావడమే కాదు.. ఆ బంజారాల వస్త్ర సౌందర్యాన్ని ఆధునిక దుస్తులకు ఆపాదిస్తున్నది బంజారా కసూతి సంస్థ. లంబాడీ మహిళలను ఆత్మన్యూనత నుంచి ఆత్మగౌరవం వైపు నడిపిస్తున్నది. తెలంగాణలో లంబాడీలు ఉన్నట్టే.. కర్ణాటకలోనూ ఉన్నారు. వీరిని లంబానీలు అని పిలుస్తారు. ప్రాంతం వేరైనా వీరి కట్టూ, బొట్టూ ఒకేలా ఉంటుంది. విజయపుర ప్రాంతంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందినవాళ్లు అధిక సంఖ్యలో ఉంటారు. ఇక్కడి మహిళలు చూపు తిప్పుకోలేనంత అందమైన దుస్తులు, ఆభరణాలను నిండుగా ధరించేవారు. ఒకప్పుడు వీరి ఆహార్యం చూడగానే బంజారాలని గుర్తుపట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు తలపై నుంచి జారుతూ ఉండే అద్దాల అంచుల టుక్రీ మెరుపులు లేవు. సంప్రదాయ గాగ్రీ (లెహంగా) కూడా ధరించట్లేదు. కాంక్లీ (రవిక లాంటిది), దాని పైనుంచి వేసుకునే ఆభరణాలు కూడా దాదాపు కనుమరుగయ్యాయి. గాగ్రీ బదులు చీర కట్టుకుంటున్నారు. ఒకప్పుడు వస్త్రధారణ వల్ల ప్రత్యేకంగా కనిపించే ఈ బంజారా బిడ్డలు సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. అందరిలా ఉండాలన్న కోరిక వాళ్లకు లేదు. సంప్రదాయ వస్త్రధారణ పట్ల ప్రేమ తప్ప వ్యతిరేకత లేదు. వారసత్వ కళ మీద మమకారమే కానీ ఛీత్కారం లేదు. వారికి లేనిదల్లా ఉపాధే! డబ్బే అన్నిటినీ శాసిస్తున్న ఈ కాలంలో వారి జీవన సౌందర్యం కనుమరుగైపోయింది.

### కనువిందు చేసే అందాలు

చేతిలో డబ్బుల్లేని కాలం దాపురించడంతో బతుకు దెరువు కోసం కూలీనాలీ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గూడేల్లో దర్జాగా ఉన్న బంజారా బతుకులు పట్నాల్లో పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో వాళ్లకే సొంతమైన అల్లికలు చిక్కుల్లో పడ్డాయి. అలా మెరిసే అద్దాలు దారాల కుట్లకు దూరమయ్యాయి. రంగురంగుల అతుకులు ఆదరించేవాళ్లు లేక గతుక్కుమన్నాయి. అల్లి'కళ'కు దూరమై సంప్రదాయ వస్త్రశ్రేణిని కాదని సింథటిక్ చీరలు చుట్టుకుంటున్నారు బంజారా మహిళలు. ఆరోగ్యవంతమైన వస్త్రధారణ వదిలి రోగాల్ని అంటించే వస్త్రాలను ఆదరిస్తున్నారు. ఈ దయనీయమైన స్థితిని ఆశా పాటిల్ గుర్తించింది. విజయపురలో పుట్టిన ఆమె చిన్నప్పటి నుంచి లంబానీల దుస్తులు, వాటి ప్రత్యేకతలను ముచ్చటపడి చూస్తూ ఉండేది. కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల లంబాడీల దుస్తులు మాయమవడం ఆమెను కలచి వేసింది. ఆ సామాజిక వర్గంలో ఎంబ్రాయిడరీ మెలకువలు తెలిసిన మహిళల్ని చేరదీసి ఆ కళను బతికించే పనికి పూనుకున్నది. బంజారా కసూతి అనే సంస్థను ప్రారంభించింది. సృజనాత్మకమైన అల్లికల్లో చేతి వృత్తుల వారి నైపుణ్యాలను, సంప్రదాయ దుస్తులను కాపాడుకోవడం ఈ సంస్థ లక్ష్యం.

### పల్లెల్లో ఫ్యాషన్ పాఠాలు

హస్తకళలు, సంస్కృతిని కాపాడుకోవడం కోసం పాటుపడితే కడుపునిండట్లేదనే హస్తకళాకారులు ఇతర వృత్తులకు మారిపోతున్నారు. ఈ రెండు పరిణామాలతో ఎన్నో హస్తకళలు అంతరించి పోతున్నాయి. అవసాన దశలో ఉన్న లంబాడీ ఎంబ్రాయిడరీ, చేనేత హస్తకళలను కాపాడుకోవాలంటే ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించడం కూడా బంజారా కసూతి లక్ష్యంగా పెట్టుకుంది. విజయపుర సమీప గ్రామాలను ఒక యూనిట్‌గా ఆశా పాటిల్ ఎంపిక చేసుకుంది. ఆ గ్రామాల్లో అల్లిక నైపుణ్యం ఉన్న 18 మంది బంజారా మహిళలను గుర్తించింది. వారంతా కలిసి పనిచేసేందుకు, కొత్త పనులు నేర్చుకునేందుకు సిద్ధపడ్డారు. మార్కెట్‌కి అనుగుణంగా ఆధునిక దుస్తులపై లంబాడీల అల్లికల డిజైన్లు వేసేందుకు వాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఎంబ్రాయిడరీలో వాళ్లకు ఉన్న నైపుణ్యంతోపాటు అందులో రాటుదేలేలా, పనిచేసేలా ప్రోత్సాహాన్ని అందించింది ఆశా. వర్క్‌షాప్‌లు నిర్వహించి ఆధునిక దుస్తులు, మార్కెట్ గురించి అవగాహన కల్పించింది. బంజారా కసూతి ప్రయాణం మొదలైన తర్వాత ఆశా పాటిల్‌తో కలిసి పనిచేసేందుకు సీమా కిశోర్ చేయి కలిపింది. ఇద్దరూ కలిసి లంబాడీ కళను, సంప్రదాయాలను కాపాడుతూ రేపటి కోసం కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు.


### అద్దాల మెరుపులెన్నో

బంజారా కసూతి లక్ష్యం నెరవేర్చేందుకు ఖాదీ, కాటన్, లినెన్, మిక్స్ ఫ్యాబ్రిక్‌లతో రూపొందించిన దుస్తులపై అల్లికల డిజైన్లను వేయించడం మొదలుపెట్టారు. సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామాల నెక్, హ్యాండ్ బార్డర్‌లపై అద్దాల మెరుపులు, రంగుల అల్లికలతో ఫ్యాషన్ మార్కెట్‌కి కొత్తందాలు పరిచయం చేశారు. చీరలు, రవికెలకు ఈ అల్లికలు మరింత సొబగుగా కుదిరాయి. ఇక పాశ్చాత్య దుస్తులపై వేసిన బంజారా కసూతి డిజైన్లకు విశేషంగా ఆదరణ లభించింది. యువత డిమాండ్‌కు అనుగుణంగా బంజారా అతివలు అద్భుతాలు చేశారు. ఈ విజయం తర్వాత వస్త్రంతో తయారుచేసిన హ్యాండ్ బ్యాగులు, కుషన్లపై కూడా బంజారా అద్దాల మెరుపులు అద్ది ఇల్లు చక్కదిద్దుకుంటున్నారు.

### ప్రౌడ్ బంజారా

చేనేత వస్త్రాలను, ఎంబ్రాయిడరీని ఈతరానికి నచ్చేలా తీర్చిదిద్దడంలో బంజారా కసూతి కృషి ఫలించింది. అనుకున్నట్టే వాళ్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరడంతో వేరే వ్యవసాయ పనులకు వెళ్లకుండా పూర్తిగా అల్లికలు, కుట్ల పనుల్లోనే ఉండిపోయారు ఆ మహిళలు. ఒక ప్రాంతంలో విజయవంతమైన ఈ ప్రయోగాన్ని మిగతా ప్రాంతాలకు విస్తరిస్తూ పోయారు ఆశా, సీమా. ఇప్పుడు మొత్తం అయిదు ప్రాంతాల్లో బంజారా కసూతి పని చేస్తున్నది. అరవై మంది మహిళలు ఎంబ్రాయిడరీనే జీవనాధారంగా ఎంచుకుని బతుకుతున్నారు. పూర్వికుల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ అల్లికను రేపటి తరం మరచిపోకుండా కాపాడుకునేందుకు వారికి బంజారా కసూతి ఓ అవకాశం కల్పించింది. అంతేకాదు లంబాడీల వేషభాషలపై సమాజంలో ఉండే చిన్నచూపు వల్ల వాళ్ల పిల్లల్లో న్యూనతాభావం పెరిగింది. సంప్రదాయ దుస్తులు ధరించడానికి ఆసక్తి చూపట్లేదు.

# సీఎం ఎంపికలో చారిత్రక తప్పిదం



పురాతన పార్టీగా పేరున్న కాంగ్రెస్ దేశంలోని మూడు రాష్ట్రాల్లో మాత్రమే సొంతంగా అధికారంలో ఉన్నది. వాటిలో దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక ఒకటైతే, అతికష్టం మీద అధికారంలోకి వచ్చిన తెలంగాణ రెండవది. పద్నాలుగేండ్ల పాటు ఉద్యమాన్ని నడిపించి, మరో పదేండ్లు ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. కానీ, ఆ పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి ఎంపికలో చారిత్రక తప్పిదం చేసినట్టు కనిపిస్తున్నది. రాష్ట్రంలోని మిగతా సీనియర్ నాయకులను కాదని ఓటుకు నోటు కేసులో చిక్కుకున్న రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టడం ఆ పార్టీ చేసిన అతి పెద్ద తప్పిదంగా మారింది. కనీసం మంత్రిగా కూడా అనుభవం లేని రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలో ముఖ్యమంత్రిగా ఎలాంటి మార్పులు తీసుకురాకపోగా రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల అరెస్టులు, సోషల్ మీడియా వ్యాఖ్యలపై పోలీసు కేసులు ఆ పార్టీ ప్రతిష్ఠను దిగజార్చుతున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంపై కక్షగట్టి కేసీఆర్, కేటీఆర్ లాంటి నాయకులపై ఉన్న కోపాన్ని తీర్చుకోవడానికి ప్రభుత్వాన్ని వాడుకుంటున్నారు. 'ఫార్ములా-ఈ' కార్ రేసు కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయాలనే ఆతృతతో ఉన్న రేవంత్‌రెడ్డి ఎంతకైనా దిగజారేందుకు ప్రయత్నిస్తున్నారు. కేటీఆర్ లాంటి నాయకుడిని అరెస్టు చేసి ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను భయపెట్టాలని చూస్తున్న ఆయన ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావడం లేదు. ఇవన్నీ కాంగ్రెస్ పరువును దిగజార్చుతున్నాయి. ఒక జాతీయ పార్టీ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలా దిగజారడం ఇదే మొదటిసారి కావచ్చు. ఇలాగే తన వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ వైషమ్యాల కోసం ఇలాగే సమయం వృథా చేస్తే ఆ నష్టం కేవలం కాంగ్రెస్ పార్టీకే కాదు ఈ రాష్ట్ర ప్రజలకు కూడా జరుగుతుంది. ఇక తెలంగాణ ఉద్యమ చిహ్నాలను, రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలను మార్చే ఉద్దేశంతో ఉన్న ఆయన మొదట రాజముద్రను మార్చాలని ప్రయత్నించి భంగపడ్డారు. తర్వాత టీఎస్ స్థానంలో టీజీని తీసుకొచ్చారు. ఇలా పేర్లు, చిహ్నాల మార్పులపై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఆయన జాతీయస్థాయిలో బీజేపీపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటాలకు, విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన వైఖరితో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పరువు పల్చనయ్యే అవకాశం ఉన్నది. ఇక, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు విషయంలోనూ రేవంత్‌రెడ్డి విఫలమయ్యారు. ఇప్పటివరకు రుణమాఫీ పూర్తికాలేదు. దానికోసం ఆశగా ఎదురు చూసిన రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించి, ఇప్పుడు రూ.12వేలు మాత్రమే ఇస్తామని స్పష్టం చేశారు. ఇలా హామీలు ఇచ్చి అమలు చేయలేకపోతే రేవంత్‌రెడ్డి మాత్రమే వ్యక్తిగతంగా బాధ్యుడు కాదు, ఆ పార్టీ జాతీయ నాయకత్వం కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. లేదంటే తెలంగాణలోనే కాదు, మరే రాష్ట్రంలోనూ ప్రజలు ఆ పార్టీని నమ్మరు. అంతెందుకు మహారాష్ట్రలో కాంగ్రెస్ హామీలను ఎవరూ పట్టించుకోలేదు. తెలంగాణలో అమలు చేయని హామీలు తమకెందుకని అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారు. హామీల అమలుపై కంటే కక్ష రాజకీయాలపై దృష్టిపెడితే ఫలితాలు ఇలాగే ఉంటాయని గ్రహించిన ఆ పార్టీ మహారాష్ట్రలో కర్ణాటక, తెలంగాణ హామీల మాట ఎత్తొద్దని నాయకులకు నిర్దేశించింది. చివరికి కాంగ్రెస్ పార్టీ జరిపిన విజయోత్సవాలకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రావడానికి సుముఖత చూపలేదంటే రేవంత్ సారథ్యంలోని ఆ పార్టీ ఏ మేరకు విజయం సాధించిందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది కాలంలో అసలు తెలంగాణలో కనిపించదగిన మార్పేమీ రేవంత్‌రెడ్డి తీసుకురాలేకపోయారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న ఆయన ఏడాది గడుస్తున్నా ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఏదైనా జాతీయ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మిగతా రాష్ట్రాల్లోనూ చెప్పుకొని ప్రచారం చేసుకుంటుంది. కానీ, తెలంగాణ విషయంలో మాత్రం ఆ పార్టీ జాతీయ నాయకత్వం చెప్పుకోవడానికి సంకోచిస్తున్నది. మామూలుగా కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రులను మార్చే అలవాటు ఉన్నది. కానీ, ఎదురుచూసి నిర్ణయం తీసుకుందామన్న ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి రేవంత్ దూకుడు మనస్తత్వం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. అధిష్ఠానం సూచనలను తెలంగాణ పాలకులు ఏ మాత్రం పట్టించుకోవట్లేదన్న విమర్శలున్నాయి. మిగతా నాయకులతో అంటీముట్టనట్టు వ్యవహరించడం వల్ల ఆయనపై అధిష్ఠానం గతంలో సీరియస్ అయిన విషయం అందరికీ తెలిసిందే. రూ.15 వేల రైతు భరోసాపై వెనక్కి తగ్గడంపై క్యాబినెట్ సహచరుల సూచనలను ఆయన పట్టించుకున్నట్టు కనిపించలేదు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డికి ప్రతిపక్షాలు చేస్తున్న పోరాటాలకు ప్రజల మద్దతు విశేష స్థాయిలో ఎందుకు ఉంటుందన్న విషయాన్ని గ్రహించడం లేదు. లగచర్ల సహా ప్రతిపక్షాలు చేసే ఏ పోరాటాలకైనా ప్రజలు భారీగా మద్దతునిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆమె అమలుచేసిన సం క్షేమ పథకాలా? లేదంటే ఆమె విధించిన ఎమర్జెన్సీ నా? అన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచించుకోవాలి. తెలంగాణలో ఎలాగూ విశ్వాసం కోల్పోయింది. ఇప్పటికైనా తెలంగాణలోని నాయకత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానం సరైన మార్గ నిర్దేశం చేయకపోతే మిగతా రాష్ట్రాల్లోనూ ఆ పార్టీకి అదే గతి పడు తుంది. ఇందులో అనుమానం లేదు.

# మీ కాళ్లు బలహీనంగా ఉన్నాయా వీటిని తినండి.. దృఢంగా మారుతాయి



శరీరంలోని అన్ని అవయవాలు బలంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్రతి ఒక్క అవయవం ఆరోగ్యంగా, దృఢంగా ఉంటేనే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ క్రమంలోనే కొందరు శరీరం ఎంత దృఢంగా ఉన్నప్పటికీ కాళ్లు బలహీనంగా ఉంటాయి. అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా ఉంటుంది. అలాగే కండరాల నిర్మాణం కూడా సరిగ్గా ఉండదు. దీంతో పాదాల నొప్పులు వస్తుంటాయి. అయితే సరైన ఆహారం తీసుకుంటే శరీరంలోని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉండి కండరాల నిర్మాణం జరగాలంటే ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. పలు ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కాళ్లను దృఢంగా ఉంచుకోవచ్చు. కాళ్లలో ఉండే కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### చికెన్..

చికెన్‌ను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. అయితే చికెన్‌లో లెగ్ పీస్‌లను తింటుంటారు. ప్రోటీన్లు కావాలంటే చికెన్ బ్రెస్ట్ పీస్‌లను తినాలి. లెగ్ పీస్‌లకు కొవ్వు బాగా ఉంటుంది. కనుక లెగ్ పీస్‌లను తినకూడదు. బ్రెస్ట్ పీస్‌లలో ప్రోటీన్లు ఉంటాయి. కనుక బ్రెస్ట్ పీస్‌లను తింటే కండరాలకు బలం కలుగుతుంది. ముఖ్యంగా కాళ్లలో ఉండే కండరాలు నిర్మాణం అవుతాయి. కండరాలు దృఢంగా మారుతాయి. అదేవిధంగా పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. దీంతోపాటు కండరాలకు బలం కలుగుతుంది. పెరుగును తింటున్నా కూడా కాళు బలంగా మారుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. పెరుగులో ఉండే ప్రొబయోటిక్ ఆహారాలు, ప్రోటీన్లు కండరాలకు మేలు చేస్తాయి. కనుక పెరుగును రోజూ తినాలి.

### పనీర్..

పనీర్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. పనీర్ ద్వారా మనకు ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీంతో కండరాల నిర్మాణం జరుగుతుంది. కాళ్లు బలహీనంగా ఉన్నవారు పనీర్ ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కాళ్లలోని కండరాలు దృఢంగా మారుతాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే పాలకూరను తినడం వల్ల కూడా కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల శరీరానికి కావల్సిన క్యాల్షియం లభించడంతోపాటు ప్రోటీన్లు కూడా అందుతాయి. దీంతో కాళ్లు దృఢంగా మారుతాయి. అలాగే కాళ్లు బలంగా మారాలంటే చిలగడదుంపలను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ప్రోటీన్లను, శక్తిని అందిస్తాయి.

### చియా విత్తనాలు..

ఇక సముద్రపు చేపలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు ఈ చేపలను తింటే మంచిది. దీంతో మన శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కండరాల నిర్మాణానికి ఎంతగానో దోహదం చేస్తాయి. దీంతో కాళ్లు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. అలాగే క్వినోవాను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో శక్తిని అందిస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. ప్రోటీన్లను అందిస్తాయి. దీని వల్ల కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అదేవిధంగా చియా విత్తనాలను కూడా తినవచ్చు. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కాళ్లను బలంగా మారుస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల కాళ్లు బలంగా మారుతాయి. శరీరానికి కూడా శక్తి లభిస్తుంది.

# రాత్రి భోజనం అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుందా అయితే అందుకు కారణాలు ఇవే



ప్రస్తుత తరుణంలో జీర్ణ సమస్యలు అనేవి చాలా మందికి కామన్ అయిపోయాయి. అప్పుడే పుట్టిన శిశువులు కూడా జీర్ణ సమస్యల బారిన పడుతున్నారు. గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం, మలబద్దకం, గుండెల్లో మంటగా అనిపించడం.. ఇలాంటివన్నీ జీర్ణ సమస్యలుగా చెప్పవచ్చు. అయితే వీటిల్లో ఒకటి వచ్చిందంటే మిగిలినవి కూడా ఆటోమేటిగ్గా వచ్చేస్తాయి. కనుక ఏ జీర్ణ సమస్య వచ్చినా దాన్ని తగ్గించుకోవాలి. లేదంటే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. ఇక చాలా మందికి రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తుంటాయి. అయితే ఇందుకు పలు ప్రధాన కారణాలు ఉంటాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొవ్వు పదార్థాలను తినడం..

రాత్రి పూట చాలా మంది కొవ్వు పదార్థాలను తింటుంటారు. అయితే వీటిని రాత్రి పూట తినకూడదు. రాత్రి భోజనంలో కొవ్వు పదార్థాలను తింటే అవి సరిగ్గా జీర్ణం కావు. పేగుల్లో కదలికలు సరిగ్గా ఉండవు. జీర్ణాశయంలోనే కొవ్వు పదార్థాలు ఎక్కువ సమయం పాటు ఉంటాయి. ఇలా దీర్ఘకాలంలో రాత్రి పూట కొవ్వు పదార్థాలను తినడం వల్ల కడుపు ఉబ్బరం వస్తుంది. దీన్ని అజీర్తి కారణంగా వచ్చిన కడుపు ఉబ్బరం అని చెప్పవచ్చు. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఈరకంగా కడుపు ఉబ్బరం వస్తుంది. ఇక కొందరికి పాలు లేదా పాల ఉత్పత్తులు పడవు. పాలలో ఉండే లాక్టోజ్ అనే పదార్థం కారణంగా ఆయా ఉత్పత్తులను తీసుకున్నప్పుడు సరిగ్గా జీర్ణం కావు. ఇవి గ్యాస్ ట్రబుల్ ను కలగజేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. మీరు పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకున్నప్పుడు కడుపు ఉబ్బరం వస్తుంటే వాటి వల్లే ఆ సమస్య వస్తుందని గమనించాలి.

### ఫైబర్‌ను తీసుకోవడం..

కొందరికి ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకుంటే పడదు. అజీర్తి, గ్యాస్ ఏర్పడుతాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకుంటే కడుపు ఉబ్బరం ఏర్పడితే ఆయా ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. దీంతో సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే శీతల పానీయాలు, సోడాలను తాగడం వల్ల కూడా కొందరికి పడవు. ఫలితంగా గ్యాస్ ట్రబుల్ సమస్య ఏర్పడుతుంది. ఇది పొట్ట ఉబ్బరాన్ని కలగజేస్తుంది. అదేవిధంగా సోడియం అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా సరిగ్గా జీర్ణం అవకపోతే గ్యాస్ ఏర్పడి పొట్టలో ఉబ్బరం వస్తుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి.

### అతిగా భోజనం చేయడం..

కొందరు అతిగా భోజనం చేస్తుంటారు. రాత్రిపూట సహజంగానే వారు ఎక్కువ ఆహారం తింటుంటారు. అయితే ఇలా చేయడం మంచిది కాదు. ఇది గ్యాస్, అజీర్తిని కలగజేస్తుంది. దీంతో కడుపు ఉబ్బరం కూడా వస్తుంది. రాత్రి పూట తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. అలాగే వీలైనంత త్వరగా భోజనం చేయాలి. ఇలా పలు సూచనలు పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకోవడం మానేస్తే కడుపు ఉబ్బరం సమస్య నుంచి బయట పడవచ్చు. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటుంటే కడుపు ఉబ్బరం నుంచి బయట పడవచ్చు. దీంతో గ్యాస్ సమస్య కూడా తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

## స్టాక్ మార్కెట్ పతనమైనా పతంజలికి లాభాలు ఇన్వెస్టర్లను ధనవంతులను చేసింది!




స్టాక్ మార్కెట్లో మొత్తం పెట్టుబడిదారులు మూడు రోజుల్లో నష్టాలను చవిచూడగా, మరోవైపు పతంజలి తన పెట్టుబడిదారులకు 1,000 కోట్ల రూపాయలకు పైగా సంపాదించిపెట్టింది. రాబోయే రోజుల్లో పతంజలి షేర్లు మరింత తగ్గవచ్చని నిపుణులు భావిస్తున్నారు. క్షీణిస్తున్న స్టాక్ మార్కెట్లో పతంజలి ఫుడ్స్ షేర్లు ఎలా పనిచేశాయో తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్ స్థిరమైన క్షీణతను ఎదుర్కొంటున్నప్పటికీ గత వారం వరుసగా మూడు ట్రేడింగ్ రోజులు పతంజలి ఫుడ్స్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ముఖ్యంగా మూడు ట్రేడింగ్ రోజులలో కంపెనీ షేర్లు సుమారు 2 శాతం పెరిగాయి. సెన్సెక్స్, నిఫ్టీ 0.70 శాతం క్షీణించాయి. స్టాక్ మార్కెట్లో మొత్తం పెట్టుబడిదారులు మూడు రోజుల్లో నష్టాలను చవిచూడగా, మరోవైపు పతంజలి తన పెట్టుబడిదారులకు 1,000 కోట్ల రూపాయలకు పైగా సంపాదించిపెట్టింది. రాబోయే రోజుల్లో పతంజలి షేర్లు మరింత తగ్గవచ్చని నిపుణులు భావిస్తున్నారు. క్షీణిస్తున్న స్టాక్ మార్కెట్లో పతంజలి ఫుడ్స్ షేర్లు ఎలా పనిచేశాయో తెలుసుకుందాం.

**పతంజలి షేర్లు పెరిగాయి:**

గత వారం చివరి మూడు ట్రేడింగ్ రోజుల్లో పతంజలి ఫుడ్స్ షేర్లు బాగా పెరిగాయి. జనవరి 20న కంపెనీ స్టాక్ రూ.502 వద్ద పడిపోయిందని డేటా చూపిస్తుంది. ఆ తర్వాత జనవరి 21, 22, 23 తేదీల్లో కంపెనీ షేర్లు లాభాలను ఆర్జించి రూ.511.80 వద్ద ముగిశాయి. అయితే శుక్రవారం కంపెనీ స్టాక్ రూ.515 గరిష్ట స్థాయికి చేరుకుంది. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేర్లు స్వల్ప లాభంతో ముగిశాయి.వరుసగా మూడు ట్రేడింగ్ రోజులు లాభాలు ఆర్జించడంతో కంపెనీ వాల్యుయేషన్ పెరిగింది. జనవరి 20న కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.54,608.98 కోట్లకు చేరుకుందని డేటా చూపిస్తుంది. జనవరి 23న ఇది పెరిగింది. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ వాల్యుయేషన్ రూ.55,675.05 కోట్లకు చేరుకుంది. అంటే మూడు రోజుల్లో కంపెనీ వాల్యుయేషన్ రూ.1,066.07 కోట్లు పెరిగింది. ఈ ట్రేడింగ్ రోజుల్లో సెన్సెక్స్, నిఫ్టీ గణనీయమైన క్షీణతలను చవిచూశాయి. జనవరి 20న సెన్సెక్స్ 82,180.47 పాయింట్ల వద్ద ఉండి, జనవరి 23న 81,537.70కి పడిపోయిందని డేటా చూపిస్తుంది. అంటే ఈ కాలంలో సెన్సెక్స్ 0.78 శాతం క్షీణించింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచిక అయిన నిఫ్టీకి, జనవరి 20న 25,232.50 వద్ద ఉంది. జనవరి 23న 0.73 శాతం తగ్గి 25,048.65 వద్ద ముగిసింది.

## చిన్న వ్యాపారులకు పెద్ద ఆఫర్ ఇస్తున్న అమెజాన్.. అదేంటో తెలుసా..




వ్యాపారులకు అమెజాన్ బిజినెస్ ఆఫర్ అందిస్తోంది. ఇంటి నుంచి పని చేస్తూ తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు అమెజాన్ చిన్న వ్యాపారులకు తోడ్పాటును అందిస్తోంది. ఇలాంటి వారి కోసం అమెజాన్ ఒక పెద్ద ఆఫర్ తో.. మీరు సొంతంగా వస్తువులను ఉత్పత్తి చేసుకుని స్థానికంగా ఉన్న వినియోగదారులకు మీ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతున్నారా లేదా సొంతంగా ఈ--కామర్స్ విధానంలో వస్తువులు, సేవలను కొనుగోలు చేయటం అమ్మకాలు జరపటం వంటి కార్యకలాపాలు చేస్తుంటారా ఇలాంటి వారి కోసం అమెజాన్ ఒక పెద్ద ఆఫర్ తో ముందుకు వచ్చింది. ఈ కామర్స్ బిసినెస్ లోని ఇండిపెండెంట్ విక్రేతలకు సరికొత్త అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎలాంటి కోడింగ్ పరిజ్ఞానం లేక పోయినా సొంతంగా ఎవరికి వారు స్వంత వెబ్ సైట్లు ఉచితంగా తయారు చేసుకునే విలు కల్పించింది. ఇందుకోసం 'స్మార్ట్ బిజ్' అనే టూల్?ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దీని ద్వారా వస్తు, సేవల విక్రేతలు తమ తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించుకోవచ్చు. కరోనా తరువాత చాలా మంది ఇంటి నుంచి పని చేయటం ప్రారంభించారు. చేతి వృత్తి కళాకారులు పలు రకాల వస్తువులను తయారు చేస్తున్నారు. పెయింటింగ్స్ నుంచి ఆహారపదార్థాల వరకు చాలా మంది స్థానిక బ్రాండ్స్?తో పరిమితమైన ప్రాంతానికే తమ తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఇపుడు ఇలాంటి వారు తమ పరిధిని విస్తరించటానికి ముఖ్యంగా స్టార్ట్ అప్?తో ముందుకు వచ్చే వారికి మేలు జరిగే అవకాసం ఉందని మేకేట్ వర్గాలు భావిస్తున్నాయి. ఏం ఎస్ ఏం ఈ లతో పాటు చిన్న చిన్న వ్యాపారులు డైరెక్ట్--టు--కస్టమర్ (ఐ2జ) మోడల్?లోకి ప్రవేశించే అవకాశం కలుగుతుంది. ఇది మంచి వెసులు బాటుగా ఉంటుంది. వెబ్?సైట్ల హోస్టింగ్, పేమెంట్లు , వస్తువుల ఆర్డర్స్ నిర్వహణతో పాటు కీలకమైన లాజిస్టిక్ సపోర్ట్ దొరుకుంతుంది.

## మతిపోగొట్టే బిజినెస్ ఐడియా.. వీటిని సాగు చేస్తే ఇంత లాభమా? లక్షల్లో ఆదాయం



జాతీయ మిషన్ కింద చిన్న రైతులకు మొక్కకు రూ.120 వరకు సబ్సిడీ లభిస్తుంది. సాగు ఖర్చులో 50 శాతం వరకు ప్రభుత్వం సహాయం అందిస్తుంది. దీనిని మూడు వార్షిక వాయిదాలలో చెల్లిస్తారు. ప్లైవుడ్ తయారీ, హస్తకళలు, గృహాలంకరణ, ఇథనాల్.. పెరుగుతున్న ధరలను ఎదుర్కొంటూ అదనపు ఆదాయం ఎలా సంపాదించాలో ఆలోచిస్తున్నారా? మీరు కష్టపడి పనిచేయడానికి సిద్ధంగా ఉంటే వ్యవసాయం దీనికి ఉత్తమ మార్గం. వెదురు సాగు కేరళ వాతావరణానికి అత్యంత అనుకూలమైన పంటలలో ఒకటి. అలాగే ఒకసారి నాటిన తర్వాత దీర్ఘకాలిక ఆదాయాన్ని అందిస్తుంది. పేపర్ మిల్లులు, ఫర్నిచర్ పరిశ్రమ, అగర్బత్తి తయారీ వంటి అనేక రంగాలలో వెదురుకు భారీ డిమాండ్ ఉంది.

**వెదురు సాగు -- లాభం ఎలా పొందాలి**

ఒక ఎకరంలో 500 వెదురు మొలకలను నాటవచ్చు. ఒక్కో మొలక ధర నాణ్యతను బట్టి రూ.25 నుండి రూ.100 వరకు ఉంటుంది. మొదటి సంవత్సరం మొలకల కొనుగోలు, ఎరువులు, నీటిపారుదల, భూమి తయారీకి దాదాపు రూ.2.16 లక్షలు ఖర్చవుతుంది. ఐదు సంవత్సరాలలో మొత్తం ఖర్చు దాదాపు రూ. 5.84 లక్షలు అవుతుంది. ఈ ఖర్చులలో చాలా వరకు ఒకేసారి ఉంటాయి. వెదురు మొలకలు కోతకు సిద్ధంగా ఉండటానికి దాదాపు ఐదు సంవత్సరాలు పడుతుంది. మీరు 500 వెదురు మొలకలను నాటినప్పటికీ, ఐదు సంవత్సరాల తర్వాత అవి 25,000 నుండి 35,000 వరకు పెరుగుతాయి. ఒక వెదురు సగటు ధర రూ.50కి అమ్ముడైనా, అది రూ.15 లక్షల ఆదాయాన్ని ఇస్తుంది. ఖర్చును భరించిన తర్వాత, ఐదు సంవత్సరాలలో దాదాపు రూ.9.16 లక్షల లాభాన్ని ఇస్తుంది. మొదటి పంట తర్వాత ఆదాయం మళ్ళీ పెరుగుతుంది. తదుపరిసారి ఒక ఎకరం నుండి 50,000 నుండి లక్ష వెదురు రెమ్మలను పొందే అవకాశం ఉంది.

# భారత్ కు కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ..

## కెనడాకు వచ్చిన అతిపెద్ద ప్రమాదం ఏమిటి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపుల కారణంగా కెనడా కొత్త దారులు వెతుకుతోంది. ఏకంగా తన విదేశాంగ విధానంలో పెద్ద మార్పు చేయాల్సి వచ్చింది. కెనడా ఇప్పుడు భారతదేశాన్ని తన కీలక వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా చూస్తోంది. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ త్వరలో భారతదేశాన్ని సందర్శించవచ్చని తెలుస్తోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపుల కారణంగా కెనడా కొత్త దారులు వెతుకుతోంది. ఏకంగా తన విదేశాంగ విధానంలో పెద్ద మార్పు చేయాల్సి వచ్చింది. కెనడా ఇప్పుడు భారతదేశాన్ని తన కీలక వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా చూస్తోంది. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ త్వరలో భారతదేశాన్ని సందర్శించవచ్చని తెలుస్తోంది. రెండు సంవత్సరాలకు పైగా సంబంధాలు దెబ్బతిన్న తర్వాత, కెనడా ప్రధానమంత్రి ప్రతిపాదిత పర్యటన రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని వేగంగా పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 'జస్టిన్ ట్రూడో యుగం' దౌత్యపరమైన చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. తాజాగా ట్రంప్ రక్షణవాద విధానాలతో కెనడా సార్వభౌమత్వాన్ని రక్షించడానికి చేసిన ప్రయత్నంలో ఇది ఒక భాగం.

ఫిబ్రవరి 1న భారత బడ్జెట్ సమర్పించిన తర్వాత, బహుశా మార్చి మొదటి వారంలో కెనడా ప్రధాని పర్యటన ఉండే అవకాశం ఉందని భారత హైకమిషనర్ దినేష్ పట్నాయక్ తెలిపారు. ప్రధానమంత్రి నేతృత్వంలోని కెనడా ప్రతినిధి బృందం యురేనియం, ఇంధనం, ఖనిజాలు, కృత్రిమ మేధస్సు పై కీలక ఒప్పందాలపై సంతకం చేస్తారని వెల్లడించారు. ట్రంప్ విధించిన అధిక సుంకాల భారాన్ని ఎదుర్కొంటున్న భారతదేశానికి కూడా ఈ పరిస్థితి ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా భారతదేశం ఇటీవల యూరోపియన్ యూనియన్?తో ఒక ప్రధాన వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసినందున, కెనడా మొగ్గు భారతదేశానికి బోనస్?గా భావిస్తున్నారు. భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సుదీర్ఘ చర్చలు జరిపారు. కృత్రిమ మేధస్సు, ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడం గురించి ఇద్దరు నాయకులు చర్చించారు. ట్రంప్ బెదిరింపులకు కెనడా భయపడదని, రాబోయే 10 సంవత్సరాలలో అమెరికాయేతర ఎగుమతులను రెట్టింపు చేస్తుందని కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే కెనడా ప్రధానమంత్రి చైనాను సందర్శించారని, ఇప్పుడు భారతదేశాన్ని సందర్శిస్తున్నారని, తద్వారా కెనడా ఏ ఒక్క దేశంపై పూర్తిగా ఆధారపడదని ఆమె అన్నారు. ఈ పరిణామానికి మూల కారణం ఉత్తర అమెరికాలో పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు. కెనడా -- చైనా ఎగుమతులకు ప్రవేశ ద్వారంగా మారితే కెనడా వస్తువులపై 100% సుంకం విధిస్తామని అధ్యక్షుడు ట్రంప్ బెదిరించారు. ఆహార వాణిజ్య రాయితీలకు బదులుగా ఏటా 49,000 చైనీస్ ఎలక్ట్రిక్ వాహనాలను అనుమతించడానికి కెనడా ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ఈ హెచ్చరిక వచ్చింది. భారతదేశం -- కెనడా రెండూ ట్రంప్ ప్రభుత్వం నుండి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. భారతదేశం 50% సుంకాన్ని, కెనడా 35% సుంకాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ ఒత్తిడి రెండు దేశాలను 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 50 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్న సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (జజుూా) వైపు నెట్టివేసింది. కెనడాలో ఈ మార్పు వాణిజ్యానికే పరిమితం కాలేదు, జాతీయ మనుగడ గురించి కూడా ఆందోళనలను రేకెత్తిస్తోంది. ట్రంప్ కెనడాను యునైటెడ్ స్టేట్స్ లో భాగంగా "51వ రాష్ట్రం"గా పదేపదే ప్రస్తావించారు. ఇది అక్కడ భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది. కెనడియన్ సైన్యం ఖూ దండయాత్రకు నమూనాలను కూడా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అయితే, నిజమైన ముప్పు సైనిక చర్య కాదు, ఆర్థిక బలవంతం, కెనడాలోని నీరు, శక్తి , ఖనిజాలను యాక్సెస్ చేయాలనే ఖూ పన్నాగం పన్నుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కెనడా కొత్త వ్యూహం భారతదేశం పెరుగుతున్న ఆర్థిక స్థితికి అనుగుణంగా ఉంది. కెనడా-భారతదేశాన్ని చైనా కంటే దీర్ఘకాలికంగా మరింత స్థిరమైన, ప్రజాస్వామ్య భాగస్వామిగా చూస్తుంది. ఇంకా, భారతదేశంతో రక్షణ సంబంధాలను విస్తరించడం వల్ల అమెరికా ఆధిపత్యాన్ని సమతుల్యం చేయవచ్చు. 2025 ఆగస్టులో రాయబారులను తిరిగి ఇచ్చేయడం, దౌత్య సిబ్బందిని పెంచడం అనే ఒప్పందం, ఖలిస్తానీ వేర్పాటువాద నాయకుడి హత్యపై వివాదాన్ని వెనుకకు నెట్టి, రెండు దేశాలు ముందుకు సాగడానికి సిద్ధంగా ఉన్నాయని సూచిస్తుంది. కీలకమైన ఖనిజాలు, యురేనియం, లపై ఒప్పందాలను చర్చించడానికి కెనడా ఇంధన మంత్రి టిమ్ హోడ్గ్సన్ కూడా రాబోయే రోజుల్లో గోవాలో పర్యటించనున్నారు. అమెరికాతో సంబంధాలు బలంగా ఉన్నాయని మంత్రి అనితా ఆనంద్ స్పష్టం చేసినప్పటికీ, ఉత్తర అమెరికా సంబంధాలలో విచ్ఛిన్నం కెనడా వంటి చిన్న ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రమాదాలను కలిగిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# రైలు ఆలస్యం కారణంగా పరీక్ష మిస్..

## విద్యార్థికి రూ.9 లక్షల పరిహారం.. కోర్టు సంచలన తీర్పు




రైళ్ల ఆలస్యం అనేది సర్వసాధారణం. ప్రతి రైలు కూడా సమయానికి వచ్చింది ఉండదు. కొన్ని రైళ్లు నిమిషాల పాటు ఆలస్యమైతే.. మరి కొన్ని రైలు గంటల తరబడి ఆలస్యమవుతుంటాయి. అయితే రైలు ఆలస్యంగా నడిచినందుకు ఓ విద్యార్థినికి రూ.9 లక్షల పరిహారం ఇవ్వాలని రైల్వేకు కోర్టు ఆదేశించింది.. భారత రైల్వేలో ఏ ఒక్క రైలు కూడా సమయానికి వచ్చింది ఉండదు. అది సూపర్ ఫాస్ట్ అయినా ఇంకేదైనా కొన్ని నిమిషాల పాటు ఆలస్యంగా నడుస్తుంటాయి. కొన్ని రైళ్లు మాత్రం గంటకుపైగానే ఆలస్యంగా వస్తుంటాయి. అయితే ప్రస్తుతం రైళ్లు ఆలస్యంగా నడవడం సర్వసాధారణంగా మారిపోయింది. కానీ ఓ రైలు ఆలస్యంగా వచ్చినందుకు ఓ విద్యార్థిని పరీక్ష మిస్? అయ్యింది. రైలు ఆలస్యంగా కారణంగా తాను పరీక్ష రాయడం మిస్? అయ్యానని ఆ సదరు విద్యార్థిని పోరాటం కొనసాగించింది. ఎట్టకేలకు పోరాటంతో గెలిచింది. ఆమె కోర్టు ద్వారా దావా వేసి భారీ జరిమానా విధించాలని డిమాండ్ చేసింది. చివరికి విద్యార్థిని విజయం సాధించారు.వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్?లోని బస్తీ జిల్లాలో ఈ సంఘటన చోటు చేసుకుంది. రైలు ఆలస్యం కారణంగా ఒక విద్యార్థి పరీక్ష రాయలేకపోయింది. రైలు మిస్? కావడం వల్ల ఆమె మొత్తం సంవత్సరం వృధా అయింది. బాధిత విద్యార్థిని తన న్యాయవాది ద్వారా రైల్వేలకు గుణపాఠం చెప్పడానికి జరిమానా విధించాలని కోరింది. చాలా సంవత్సరాలుగా సాగిన కేసు తర్వాత వినియోగదారు ఫోరం కోర్టు విద్యార్థి ఆరోపణలు నిజమని నిర్ధారించి రైల్వేలకు గణనీయమైన జరిమానా విధించింది.నిజానికి కొత్వాలి పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని పికోరా బక్ష్ మొహల్లా నివాసి అయిన సమృద్ధి అనే విద్యార్థిని బయోటెక్లో బీఎస్సీ కోసం సిద్ధమవుతోంది. ఆమె పరీక్షా కేంద్రం లక్నోలోని జయనారాయణ్ పీజీ కళాశాలకు కేటాయించారు. పరీక్ష రాయడానికి విద్యార్థిని బస్తీ నుండి ఇంటర్?సిటీ సూపర్?ఫాస్ట్ రైలు బుక్ చేసుకుంది. రైలు ఉదయం 11 గంటలకు లక్నోకు చేరుకోవాల్సి ఉంది. కానీ ఆలస్యం కారణంగా రైలు షెడ్యూల్ కంటే రెండున్నర గంటలు ఆలస్యంగా వచ్చింది. అయినప్పటికీ ఆమె పరీక్ష కేంద్రానికి మధ్యాహ్నం 12:30 గంటలకు చేరుకుంది. ఫలితంగా ఆమె పరీక్షకు దూరమైంది.బాధిత విద్యార్థి ఈ విషయాన్ని వినియోగదారుల కమిషన్?కు తీసుకెళ్లింది. రైల్వేలు దాని పరిణామాలను అనుభవించాల్సి వచ్చింది. జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్మన్/న్యాయమూర్తి అమర్?జీత్ వర్మ, సభ్యులు అజయ్ ప్రకాష్ సింగ్ రైల్వేలకు జరిమానా విధించి, విద్యార్థికి 910,000 రూపాయల పరిహారం చెల్లించాలని ఆదేశించారు. రైల్వేలు పరిహారం చెల్లించడంలో ఆలస్యం చేస్తే చెల్లింపులో 12 శాతం వడ్డీగా చెల్లించాల్సి ఉంటుందని కూడా కోర్టు పేర్కొంది.సమృద్ధి న్యాయవాది ప్రభాకర్ మిశ్రా మాట్లాడుతూ.. ఆమె మే 7, 2018న తన బీఎస్సీ బయోటెక్ పరీక్ష రాయడానికి లక్నో వెళ్లిందని వివరించారు. అయితే రైలు ఆలస్యం కారణంగా ఆమె పరీక్షకు హాజరు కాకపోవడంతో ఆమె మొత్తం సంవత్సరం వృధా అయింది. ఆమె జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్?లో దావా వేసింది. రైల్వే మంత్రిత్వ శాఖ, జనరల్ మేనేజర్, స్టేషన్ సూపరింటెండెంట్లకు నోటీసులు పంపినట్లు చెప్పారు. కానీ ఎటువంటి స్పందన రాకపోవడంతో సెప్టెంబర్ 11, 2018న కోర్టులో దావా వేసినట్లు చెప్పారు.ఈ కేసు ఏడు సంవత్సరాలకు పైగా కొనసాగింది. కమిషన్ రెండు పక్షాల వాదనలు విన్నది. రైల్వేలు రైలు ఆలస్యానికి కారణమని అంగీకరించాయి. కానీ ఆలస్యానికి కారణాన్ని వివరించలేదు. కోర్టు జరిమానా విధించి, రైల్వేలను 45 రోజుల్లోపు 9 లక్షల 10 వేల రూపాయలు చెల్లించాలని ఆదేశించింది. ఈ మొత్తాన్ని నిర్ణీత సమయంలోపు వినియోగదారునికి చెల్లించకపోతే వినియోగదారుకు మొత్తం మొత్తానికి 12 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

## అసలు కేంద్ర బడ్జెట్‌ను ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే







కేంద్ర వార్షిక బడ్జెట్ తయారీ అంతా సులభం కాదు. ఎన్నో సమావేశాలు.. ఎన్నో కసరత్తులు.. ఎన్నో లెక్కలు.. ఇలా ఒక్కటేమిటి బడ్జెట్?కు గత ఐదారు నెలల ముందు నుంచి బడటట్‌పై కసరత్తు జరుగుతుంది. మరి మొత్తం వార్షిక బడ్జెట్‌ను కేంద్రం ఎలా తయారు చేస్తుందో వివరంగా తెలుసుకుందాం.. బడ్జెట్ అనగానే చాలామంది లెక్కల చిక్కులే అనుకుంటారు. కానీ ఈ మూడక్షరాల వెనుక చాలా శ్రమ దాగివుంటుంది. ఎంతో కసరత్తు..లెక్కకు మించి భేటీలు.. ఎంతో రహస్యం.. అబ్బో చాలా తతంగమే ఉంటుంది. మరీ ఇంత బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ఎలా తయారు చేస్తుంది. ఎలా లెక్కలేస్తారు.. ఏ వర్గానికి ఎంత బడ్జెట్ కేటాయిస్తారని చాలా మందికి వచ్చే అనుమానం. ఆ అనుమానమేంటో తేల్చేద్దాం..!సెప్టెంబర్ నెలలో..రానున్న ఆర్థిక సంవత్సరంలో ఏయే రంగానికి ఎంత ఖర్చు పెట్టాలన్న కసరత్తు ప్రారంభమవుతుంది. దేశంలో మొత్తం జనాభా తమ తిండి కోసం ఏడాదికి ఎంత ఖర్చు చేస్తున్నారో దాదాపు అంత మొత్తాన్ని ప్రభుత్వం బడ్జెట్‌కు కేటాయిస్తుం అక్టోబర్‌లో..తమకు కావాల్సిన నిధులపై వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు ఆర్థికశాఖతో చర్చలు జరుగుతాయి. ఏ శాఖలో ఏ రంగానికి ఎంత నిధులు కేటాయించాలనే దానిపై తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు.జనవరి..పారిశ్రామిక, బ్యాంకింగ్ రంగాలకు చెందిన వివిధ సంఘాల ప్రతినిధులు ఆర్థికమంత్రిని కలసి తమ సమస్యలను సలహాలను, సూచనలను అందజేస్తారు. ఈ సందర్భంగా ఆర్థికమంత్రి అందరి వాదనలు వింటారుగానీ ఎవరికీ నిర్దిష్టమైన హామీ ఇవ్వరు. ఎలాంటి సమస్యలు ఉన్నాయో వివరిస్తారు.ఫోన్ ట్యాపింగ్:బడ్జెట్ ప్రతిపాదనలు ఏమాత్రం బయటకు లీక్ కాకుండా చూసే బాధ్యతను ఇంటెలిజెన్స్ విభాగం చూసుకుంటుంది. ఇందుకు కొందరు ఉన్నతాధికారుల ఫోన్లను సైతం ట్యాప్ చేస్తుంటుంది. బడ్జెట్ ప్రతిపానలపై గట్టి నిఘా ఉంటుంది.ముద్రణ ప్రక్రియ:బడ్జెట్?కు సంబంధించిన అన్ని వివరాలను అత్యంత రహస్యంగా ఉంచేందుకు జనవరి నుంచి ఆర్థికమంత్రిత్వ శాఖ కార్యాలయాల్లోకి జర్నలిస్టుల ప్రవేశాన్ని నిషేధిస్తారు. పకడ్బంధీ నిఘా ఉంటుంది.సీసీటీవీల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా..ఆర్థిక శాఖ కార్యాలయానికి వచ్చే సందర్శకులపై సీసీటీవీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా ఉంటుంది. ఈ కెమెరాల పరిధిని దాటి వారు కనీసం కుర్చీలపై కూర్చోవడానికి కూడా అనుమతి ఉండదు.

**1950లో బడ్జెట్ లీక్ కావడంతో..**

పరీక్ష పేపర్లే కాదు.. బడ్జెట్ పేపర్లు కూడా లీకైన సంఘటనలు ఉన్నాయి. ఈ బడ్జెట్ లీక్‌సంఘటన1950లో చోటుచేసుకుంది. అప్పట్లో బడ్జెట్ పత్రాల్ని రాష్ట్రపతి భవన్‌లో ముద్రించేవారు. 1950లో ఈ పత్రాలు లీక్ కావడంతో అప్పటి నుంచి మింట్‌రోడ్‌లోని సెక్యూరిటీ ప్రెస్‌కు వేదికను మార్చారు. 1980 నుంచి ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో బడ్జెట్ పత్రాల్ని ముద్రిస్తున్నారు.

## ఆధార్ - మొబైల్ నంబర్ అప్డేట్‌పై UIDAI కీలక ప్రకటన

**ఆధార్ – మొబైల్ నంబర్ అప్డేట్ పై యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది.**



ఆధార్ – మొబైల్ నంబర్ అప్డేట్ పై యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. త్వరలోనే ఏ ప్రదేశం నుంచైనా ఆధార్ – మొబైల్ నంబర్ ను అప్డేట్ చేసుకునేలా కొత్త వ్యవస్థను తీసుకురానున్నట్లు తెలిపింది. ఆధార్ సర్వీసులను మరింత ఈజీగా ఉపయోగించుకునేందుకే దీనిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. ఈ కొత్త సేవను 2026 జనవరి 28న అధికారికంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. డే వేడుకల సందర్భంగా ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. దీని ద్వారా కోట్లాది ఆధార్ వినియోగదారులకు మరింత సులభంగా సేవలు లభించనున్నాయి.

### ఎక్కడైనా.. ఎప్పుడైనా

ఇప్పటి వరకు మొబైల్ నంబర్ మార్పు కోసం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్లకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. కొత్త విధానంతో ఆ అవసరం తగ్గనుంది. ఆధార్ దారులు తమకు అనుకూలమైన సమయంలో, అనుకూలమైన చోట నుంచే మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే అవకాశం లభించనుంది. దీంతో ఓటీపీ ఆధారిత ధృవీకరణ, ఆధార్ ఆథెంటికేషన్, ప్రభుత్వ పథకాల లబ్ధి వంటి సేవల్లో ఎలాంటి అంతరాయం ఉండకుండా సులభంగా ఉపయోగించుకోవచ్చు.

### డిజిటల్ సేవలకు మరింత ఊతం

ఆధార్‌కు సరైన మొబైల్ నంబర్ లింక్ అయి ఉండటం బ్యాంకింగ్, సబ్సిడీలు, ఆన్‌లైన్ ప్రభుత్వ సేవలకు ఎంతో కీలకం. ఈ కొత్త సౌకర్యం వల్ల భారత్‌లో డిజిటల్ వ్యవస్థ మరింత బలపడనుందని భావిస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, దూర ప్రాంతాల్లో నివసించే వారు, డిజిటల్ సేవలను ఎక్కువగా వినియోగించే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

### ఆధార్ యాప్ కీలక పాత్ర

ఈ కొత్త సదుపాయం అమలులో ఆధార్ మొబైల్ యాప్ కీలక పాత్ర పోషించనుంది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులో ఉన్న ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచిస్తోంది. ఈ యాప్ ద్వారా భద్రంగా, సులభంగా ఆధార్‌కు సంబంధించిన సేవలను పొందవచ్చు.

### డిజిటల్ ఇండియాకు మరో అడుగు

ఈ కొత్త మొబైల్ అప్‌డేట్ సౌకర్యంతో ఆధార్ సేవలు మరింత సమగ్రంగా, ప్రజలకనుగుణంగా మారనున్నాయి. పౌరులకు డిజిటల్ సేవలు మరింత సులభంగా అందించాలన్న లక్ష్యంలో ఇది మరో కీలక అడుగుగా భావిస్తున్నారు.

## పెగులా సంచలనం..
## డిఫెండింగ్ చాంపియన్ కీస్ నిష్క్రమణ



ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సంచలనం నమోదైంది. ఉమెన్స్ సింగిల్స్ డిఫెండింగ్ చాంపియన్ మాడిసన్ కీస్ పోరాటం ముగిసింది. ప్రీక్వార్టర్స్‌లో ఈ అమెరికా క్రీడాకారిణికి మరో అమెరికా అమ్మాయే అయిన పెగులా షాకిచ్చింది. సోమవారం జరిగిన నాలుగో రౌండ్‌లో కీస్‌ను 3-6, 4-6 తేడాతో పెగులా మట్టికరిపించింది. గంటా 18 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో పెగులాదే స్పష్టమైన ఆధిపత్యం. తొలి సెట్‌లో వరుసగా మూడు గేములు నెగ్గి పట్టు బిగించిన ఆమె అదే జోరులో తొలి సెట్‌ను అలవోకగానే నెగ్గింది. రెండు సెట్‌లో అదే దూకుడు కొనసాగించిన పెగులా 4-1తో లీడ్‌లో నిలిచింది. ఆ తర్వాత కీస్ వరుసగా రెండు గేములు నెగ్గి పోటీలోకి వచ్చేలా కనిపించినా పెగులా ముందు నిలువలేకపోయింది. కీస్ 6 డబుల్ ఫాల్ట్స్, 28 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది. ఆమె తప్పిదాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగిన పెగులా నాలుగు సార్లు బ్రేక్ పాయింట్ సాధించడం ఆమె గెలుపు సులభతరం చేసింది.

### స్వైటెక్ హవా

మరో టైటిల్ ఫేవరెట్ క్రీడాకారిణి స్వైటెక్ కూడా క్వార్టర్ ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. నాలుగో రౌండ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన ఇంగ్లిస్‌ను 0-6, 3-6 తేడాతో ఓడించింది. 22 విన్నర్లతో విరుచుకపడిన స్వైటెక్ మ్యాచ్‌లో హవా ప్రదర్శించింది. ఐదు సార్లు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి విజయకేతనం ఎగరవేసింది. ఇంగ్లిస్ ఆమెకు కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. కజకస్థాన్ క్రీడాకారిణి రిబాకినా కూడా ముందంజ వేసి టైటిల్ రేసులోకి వచ్చింది. నాలుగో రౌండ్‌లో రిబాకినా 6-1, 6-3 తేడాతో బెల్జియంకు చెందిన మెర్టెన్స్‌పై ఏకపక్ష విజయం సాధించింది. అయితే, క్వార్టర్స్‌లో ఆమె కఠిన ప్రత్యర్థి స్వైటెక్‌తో తలపడనుంది.

### క్వార్టర్స్‌కు సిన్నర్

పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ జెన్నిక్ సిన్నర్ టైటిల్ దిశగా దూసుకెళ్తున్నాడు. క్వార్టర్ ఫైనల్స్‌లో అడుగుపెట్టాడు. నాలుగో రౌండ్‌లో సిన్నర్ 6-1, 6-3, 7-6(7-2) తేడాతో ఇటలీకే చెందిన లూసియానో డార్డేరిపై విజయం సాధించాడు. సిన్నర్‌కు మూడో సెట్‌లో మాత్రమే ప్రత్యర్థి నుంచి పోటీ ఎదురైంది. తొలి రెండు సెట్లను అలవోకగానే నెగ్గిన అతను మూడో సెట్‌ను టై బ్రేకర్‌లో గెలిచాడు. దిగ్గజ టెన్నిస్ ప్లేయర్ నోవాక్ జకోవిచ్ కూడా క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. నాలుగో రౌండ్‌లో తన ప్రత్యర్థి మెన్సిక్ తప్పుకోవడంతో జకోకు వాకోవర్ ద్వారా ముందంజ వేశాడు.మరో ఇటలీ ప్లేయర్ ముసెట్టి, అమెరికా ఆటగాడు షెల్టన్ కూడా క్వార్టర్స్‌కు చేరుకున్నారు.

## వివో నుంచి కొత్త 5 ఫోన్.. స్పెషల్లీ మేడ్ ఫర్ ఫొటో లవర్స్

**తాజాగా వివో మార్కెట్లోకి కొత్త 5స్మార్ట్ మొబైల్ ను తీసుకురానుంది. స్పెషల్ గా ఫొటోలు, వీడియోలు తీసుకునే వారికోసం మూడు కెమెరాలను బెస్ట్ మెగా పిక్సెల్స్ తో అందిస్తోంది.**

లైట్ వెయిట్ మొబైల్స్ లిస్టులో వివో బ్రాండ్ మొబైల్స్ ముందు వరుసలో ఉంటాయనడంలో సందేహం లేదు. ఆండ్రాయిడ్ అప్డేట్స్, మొబైల్ ఆపరేటింగ్ కూడా చాలా ఈజీ. కాకపోతే కెమెరా క్వాలిటీగా కావాలనుకుంటే కాస్త రేటెక్కువ పెట్టి మంచి ఫీచర్స్ ఉన్న మొబైల్ ను తీసుకోవాలి. ధర విషయంలో వివో అస్సలు కాంప్రమైజ్ అవ్వదు. మొబైల్ ఛార్జింగ్, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్.. అన్నింటా ది బెస్ట్ గా ఉంటుంది. తాజాగా వివో మార్కెట్లోకి కొత్త 5స్మార్ట్ మొబైల్ ను తీసుకురానుంది. స్పెషల్ గా ఫొటోలు, వీడియోలు తీసుకునే వారికోసం మూడు కెమెరాలను బెస్ట్ మెగా పిక్సెల్స్ తో అందిస్తోంది. జైస్ పార్ట్నర్ షిప్ తో ఎఙజశీ 200 మొబైల్ ను ధర, ఫీచర్లు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఫోన్ న 6.67 అంగుళాలతో ఫుల్ హెచ్ డీ ప్లస్ అమోల్డ్ డిస్ ప్లేతో రూపొందించారు. 120ఓరిఫ్రెష్ రేటు, 5000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 10 సపోర్ట్ ఉంటుంది. 3.73 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 9400 ప్రాసెసర్, ఐపీ 68, ఐపీ 69 రేటింగ్ తో డస్ట్, వాటర్ రెసిస్టెన్స్ కూడా ఉంది. అంతేకాదు.. గ్లాస్ అల్యూమినియం ఫ్రేమ్ బాడీతో ఈ ఫోన్ మార్కెట్లోకి విడుదల చేయనుంది. కెమెరా విషయానికొస్తే.. ఈ ఫోన్లో మూడు కెమెరాలను 50 ఎంపీతో తీసుకొస్తున్నారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ తో 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 50 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్, 50 ఎంపీ పెరిస్కోప్ సెన్సర్ ను అమర్చారు. 100 వరకూ హైపర్ జూమ్, 20 వరకూ మాక్రోషాట్స్ తీస్కోవచ్చు. ఫ్రంట్ కెమెరాను 32 ఎంపీతో ఇచ్చారు. 4, 60 తో వీడియోలు రికార్డ్ చేయొచ్చు. బ్యాటరీ మాత్రం కొత్తగా మార్కెట్లోకి రానున్న రియల్ మీ, ఎంఐ ఫోన్లను బీట్ చేయలేకపోయిందనే చెప్పాలి. 6200మెూప్త్ర బ్యాటరీ, 90ఔ ఫాస్ట్ ఛార్జింగ్, 40ఔ వైర్ లెస్ ఫాస్ట్ ఛార్జింగ్ కూడా ఉంది. ఈ బ్యాటరీతో 35 గంటలపాటు యూట్యూబ్ ప్లేబ్యాక్, 6 గంటలు వీడియో రికార్డ్ చేయవచ్చని వివో వెల్లడించింది.

## తల తిరిగి కింద పడిపోతున్నారా- కారణాలు ఇవే కావచ్చుట!

### తల గిర్రున తిరుగుతోందా
### బాడీలో ఏం జరుగుతుందో తెలుసా



కొందరికి తల ఒక్కసారిగా గిర్రున తిరుగుతున్నట్టు, కళ్లు బైర్లు కమ్మి కింద పడిపోతుంటారు. ఇలా జరిగిన కొన్ని సెకండ్ల వ్యవధిలో మెలకువ వచ్చి మాములు స్థితికి వస్తారు. ఈ సమస్య గుండె లయ, మెదడులో ఇబ్బందులు వచ్చినప్పుడు వస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో తల ఒక్కసారిగా ఎందుకు తిరుగుతుందో, పరిష్కార మార్గాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

**మెదడు :**

ఉన్నట్టుండి కళ్లు బైర్లు కమ్మడం, తల తిరిగి పడిపోవటానికి రెండు, మూడు సమస్యలు దోహదం చేయొచ్చంటున్నారు నిపుణులు. కొన్నిరకాల ఫిట్స్‌లో కాళ్లూ చేతులు కొట్టుకోవటం లాంటి లక్షణాలు ఉండకపోవచ్చని చెబుతున్నారు. మెదడులో విద్యుత్ ప్రచోదనాలు ఉత్తేజితమై కేవలం స్పృహ కోల్పోయి, కింద పడిపోవచ్చుట.తల తిరుగుతున్నట్టు ఉండే సమస్య చెవిలోపల ఇబ్బందులు ఉంటే వస్తుంది. కళ్లు, కీళ్లలో అనారోగ్య సమస్యలు ఉంటే కూడా తల తిరుగుతుంది. కొందరికి మెదడులో ఇబ్బందులుంటే ఇలా జరుగుతుంది. బీపీ పెరిగినా, తగ్గినా, ప్రయాణాలు చేసే సమయంలోనూ, వాసన పడనప్పుడు, చూపులో తేడా ఉంటే కూడా తల తిరుగుతుంది. చాలా అరుదుగా మెదడులో కణితులు, పక్షవాతం వల్ల తల గిర్రున తిరిగినట్టు ఉంటుంది – జానకి రామిరెడ్డి, ప్రముఖ ఇఎన్ టీ సర్జన్

**గుండె సమస్యలు :**

గుండె లయ తప్పటం వల్ల కూడా ఇలా జరగవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఉన్నట్టుండి గుండె వేగంగా గానీ నెమ్మదిగా గానీ కొట్టుకుంటుందని చెబుతున్నారు. దీంతో మెదడుకు రక్తం అందటం తగ్గిపోయి, స్పృహ తప్పి పడిపోయే ప్రమాదముందంటున్నారు.

**బీపీ తగ్గిపోవడం :**


కొందరికి ఎక్కువ సేపు కూర్చొని లేచినప్పుడు లేదా పడుకొని, లేచినప్పుడు హఠాత్తుగా బీపీ పడిపోతుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా జరిగినప్పుడు మెదడుకు రక్త ప్రసరణ కొద్దిగా తగ్గడం వల్ల తల తిరిగి, కింద పడిపోవచ్చుట. అయితే, ఇతరత్రా లక్షణాలనూ గమనించటం ముఖ్యమంటున్నారు. అంతేకాదు, శరీరంలో నీటి శాతం తగ్గిపోతే రక్తపోటు తగ్గి తల తిరగవచ్చని చెబుతున్నారు. ఫిట్స్ ఉన్నవారికి అయితే మూర్ఛ రావటానికి ముందు కళ్లు చీకట్లు కమ్మినట్టు అనిపించి, స్పృహ కోల్పోవచ్చు. చుట్టుపక్కల జరుగుతున్నదేంటో అర్థం కాకపోవచ్చు. కొన్ని సెకండ్ల పాటు వారికేమీ తెలియదు. ఆ తర్వాత తామంతట తామే సాధారణ స్థితికి రావచ్చు. గుండె లయ తప్పే సమస్య వల్ల కూడా కొన్ని సార్లు ఈ పరిస్థితి రావచ్చు. ఇందులో తల తిరగటం, గుండె దడతో పాటు ఒళ్లంతా చెమటలు పట్టటం వంటి ఇతరత్రా లక్షణాలూ కనిపిస్తుంటాయి – డా॥ సీతా జయలక్ష్మి, న్యూరాలజిస్ట్

**పరీక్షలు :**

ఇలాంటి లక్షణాలు కనిపించే వారు అసలు నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కింద పడిపోవటానికి ఇలాంటి సమస్యలేవైనా కారణమవుతున్నాయో తెలుసుకోవడం తప్పనిసరంటున్నారు. మెదడు సమస్య అయినట్టయితే పరీక్షలతో ఫిట్స్‌ను నిర్ధారించొచ్చని చెబుతున్నారు. గుండె లయ తప్పే వారిలో కొన్నిసార్లు సమస్య ఎప్పుడు మొదలవుతుందో కచ్చితంగా తెలియకపోవచ్చని తెలియజేస్తున్నారు. ఇలాంటి వారికి శరీరానికి అమర్చే హోల్టర్ పరికరంతో రోజంతా గుండె ఎలా కొట్టుకుంటుందో, బీపీ ఎప్పుడెలా మారుతుందో గమనించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ఆయా సమస్యలు బట్టి చికిత్స ఆధారపడి ఉంటుందని వివరిస్తున్నారు. ఆయా సమస్యను బట్టి చికిత్స తీసుకుంటే సమస్య నయమవుతుందట. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## టీ20 వరల్డ్ కప్ 2026 టీమ్ఇండియా నుంచి అరంగేట్రం చేయబోతున్న ఆ ఐదుగురు 'యంగ్' గన్స్ వీరే!

### డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతున్న టీమ్ఇండియా – వరల్డ్ కప్ జట్టులో మొదటిసారి చోటు దక్కించుకున్న యువ ఆటగాళ్లు – రోహిత్, విరాట్ వంటి దిగ్గజాల రిటైర్మెంట్ తర్వాత జట్టులో భారీ మార్పులు



ప్రపంచ క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ అంటేనే ఒక హైవోల్టేజ్ ఎమోషన్. ముఖ్యంగా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో టీమ్ఇండియా బరిలోకి దిగుతుంటే ఆ క్రేజ్ వేరే లెవల్‌లో ఉంటుంది. రోహిత్, విరాట్, జడేజా వంటి దిగ్గజాలు తప్పుకున్నాక టీమ్ఇండియా ఒక కొత్త రూపాన్ని సంతరించుకుంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో కుర్రాళ్లు దుమ్ములేపుతున్నారు. అయితే ఈసారి జరగబోయే 2026 మెగా టోర్నీలో కొందరు ఆటగాళు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఇప్పటివరకు వరల్డ్ కప్ ఆడని ఆ ఐదుగురు యంగ్ గన్స్ పైనే అందరి ఫోకస్ పడింది. వీరంతా ఐపీఎల్, అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటికే తమ మార్కును చాటారు. ఇప్పుడు అతిపెద్ద వేదికపై తమ సత్తా నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ వివరాల్లోకి వెళితే!

### అభిషేక్ శర్మ ఓపెనింగ్‌లో విధ్వంసం

పంజాబ్ నుంచి వచ్చిన లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ ప్రస్తుతం టీమ్ఇండియాలో ఒక సెన్సేషన్. ఐసీసీ టీ20లో అతడిదే మొదటి ర్యాంక్. జింబాబ్వేపై సెంచరీ కొట్టినప్పటి నుంచి అభిషేక్ శర్మ వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఇప్పటివరకు ఆడిన అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 1115 పరుగులు చేసి తన సత్తా చాటాడు. ముఖ్యంగా 188పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం అంటే మామూలు విషయం కాదు. పవర్‌ప్లేలో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించడం ఇతనికి వెన్నతో పెట్టిన విద్య. డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియాకు మెరుపు ఆరంభాలు ఇవ్వడంలో అభిషేక్ కీలక పాత్ర పోషించనున్నాడు. అమృత్‌సర్ నుంచి వచ్చిన ఈ కుర్రాడు ఓపెనర్‌గా బరిలోకి దిగి భారీ స్కోర్లు సాధిస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. వరల్డ్ కప్ వేదికపై ఈ యువ కెరటం ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### వాషింగ్టన్ సుందర్ ఆల్‌రౌండర్ పవర్

చాలా కాలంగా జట్టులో ఉన్నా వాషింగ్టన్ సుందర్ కు ఇది మొదటి టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. బ్యాటింగ్‌లోనూ బౌలింగ్‌లోనూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. కేవలం పవర్‌ప్లేలో బౌలింగ్ చేయడమే కాదు, అవసరమైనప్పుడు మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడంలోనూ దిట్ట. 58 మ్యాచ్‌ల్లో 51 వికెట్లు తీసి ఎకానమీని కంట్రోల్ చేయడంలో సక్సెస్ అయ్యాడు. ముఖ్యంగా ప్రత్యర్థి జట్టులో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఎక్కువగా ఉన్నప్పుడు సుందర్ తో వారిని కట్టడి చేస్తున్నారు. బ్యాటింగ్‌లో కూడా మునుపటి కంటే చాలా మెరుగయ్యాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చి వేగంగా పరుగులు రాబట్టడంలో సుందర్ కీలకం కానున్నాడు. ఈ 26 ఏళ్ల ఆల్‌రౌండర్ తన అనుభవంతో ఇండియాకు రెండోసారి కప్పు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాడని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో కీలక మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఇతనికి ఈ మెగా టోర్నీలో కలిసి వస్తుంది.

### రింకూ సింగ్ ఫినిషర్ అఫ్ ది ఇయర్

రింకూ సింగ్ పేరు వింటేనే స్టేడియంలో అరుపులు వినిపిస్తాయి. గత వరల్డ్ కప్‌లో స్టాండ్‌బై ప్లేయర్‌గా వెళ్లిన రింకూ ఈసారి ఏకంగా మెయిన్ స్క్వాడ్‌లో చోటు సంపాదించాడు. 35 టీ20ల్లో 42 సగటుతో 550 పరుగులు చేయడం అంటే అది రింకూకే సాధ్యం. దాదాపు 162 స్ట్రైక్ రేట్‌తో చివర్లో వచ్చి మ్యాచ్‌లను ఫినిష్ చేయడంలో ఇతను మొనగాడు. అయితే జట్టులో ఆల్‌రౌండర్లకే ప్రాధాన్యత ఇస్తుండటంతో తుది జట్టులో అవకాశం రావడం కొంచెం కష్టమే అనిపిస్తోంది. కానీ గంభీర్, సూర్యకుమార్ ఈ 'లిటిల్ మాస్టర్' పై నమ్మకం ఉంచారు. ఒత్తిడిలో కూడా కూల్‌గా బ్యాటింగ్ చేసి సిక్సర్ల వర్షం కురిపించే రింకూ, ఇండియాకు మరో వరల్డ్ కప్ తెస్తాడనే నమ్మకం అందరిలో ఉంది. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఈ కుర్రాడు తన హార్డ్ వర్క్ తో ఈ స్థాయికి చేరుకున్నాడు. టీమ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు రింకూ ఇచ్చే ఫినిషింగ్ టచ్ టీమ్ఇండియాకు వెన్నెముకగా మారుతుంది.

### హర్షిత్ రాణా స్పీడ్ గన్


కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అద్భుత ప్రదర్శన చేసిన హర్షిత్ రాణా ఇప్పుడు వరల్డ్ కప్ స్టేజీపై మెరవబోతున్నాడు. గంభీర్ కోచింగ్‌లో రాటుదేలిన ఈ 24 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ 145 కిలోమీటర్ల వేగంతో బంతులు విసరగలడు. ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌ల్లో ఏడు వికెట్లు తీసినా, ఎకానమీ విషయంలో కొంచెం మెరుగుపడాల్సి ఉంది. కానీ డెత్ ఓవర్లలో యార్కర్లు వేయడం, అవసరమైతే బ్యాటింగ్‌లో కూడా మెరుపులు మెరిపించడం ఇతని ప్రత్యేకత. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి సీనియర్ల నీడలో హర్షిత్ మరిన్ని మెలకువలు నేర్చుకుంటున్నాడు. ఆరంభంలో కొంచెం వివాదాలు ఎదుర్కొన్నా, తన బౌలింగ్‌తోనే అందరి నోళ్లు మూయించాలని చూస్తున్నాడు.

### తిలక్ వర్మ డిపెండబుల్ బ్యాటర్

తెలుగు కుర్రాడు తిలక్ వర్మ ఈ లిస్టులో ఉండడం మరో హైలెట్. ఇటీవల వృషణాల సమస్య వల్ల సర్జరీ చేయించుకున్నా, వరల్డ్ కప్ నాటికి కోలుకుంటాడని అందరూ నమ్ముతున్నారు. సౌత్ ఆఫ్రికా గడ్డపై బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు కొట్టి తనలో ఎంత టాలెంట్ ఉందో ప్రపంచానికి చాటిచెప్పాడు. గతేడాది పాకిస్థాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లోనూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీమ్ఇండియా మిడిల్ ఆర్డర్‌లో తిలక్ ఒక నమ్మదగ్గ బ్యాటర్‌గా ఎదిగాడు. టెక్నిక్ పరంగానూ, మానసికంగానూ చాలా బలంగా ఉండే తిలక్, ఒత్తిడిలో కూడా పరుగులు రాబట్టగలడు. 20 జట్ల టోర్నమెంట్‌లో ఇండియాను గెలిపించడానికి తిలక్ వర్మ బ్యాట్ ఝులిపించడం చాలా అవసరం.

## భారత్ –ఈయూ ట్రేడ్ డీల్ వల్ల- లగ్జరీ కార్ల ధరలు నిజంగానే తగ్గుతాయా

### భారత్ – ఈయూ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం- దీని వల్ల యూరోపియన్ కార్ల ధరలు తగ్గుతాయా – ఎలక్ట్రిక్ కార్ల పరిస్థితి ఏమిటి?



ఇప్పటి వరకు యూరప్ నుంచి భారత్ కు దిగుమతి చేసుకునే కార్లపై ప్రపంచంలోనే అత్యధికంగా సుంకాలు విధిస్తూ వస్తున్నారు. పూర్తిగా విదేశాల్లో తయారై భారత్ కు వచ్చే (సీబీయూ) మోడళ్లపై అయితే ఏకంగా 70శాతం నుంచి 100 శాతం వరకు పన్నులు విధిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భారత్ –యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారైందని ప్రధాని మోదీ మంగళవారం ధ్రువీకరించారు. మరి ఇప్పుడు అందరి మదిలో ఉన్న ప్రశ్న ఏమిటంటే, యూరోపియన్ కార్ల ధరలు ఇకనైనా తగ్గుతాయా వాస్తవానికి ఇప్పటి వరకు యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై భారత్ అత్యధిక సుంకాలు వసూలు చేస్తోంది. అందువల్లే బీఎండబ్ల్యూ (దీవీఔ), ఆడి (ఙాబఙఱ), మెర్సిడెస్ బెంజ్ కార్ల ధరలు యూరప్ లో కంటే భారత్ లో చాలా ఎక్కువగా ఉంటాయి. అయితే తాజాగా కుదిరిన ఎఫ్ టీఏ ఒప్పందం వల్ల ఈ లగ్జరీ కార్ల ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం, ఎఫ్ టీఏ ఒప్పందం కింద భారత్ పరిమిత సంఖ్యలో యూరోపియన్ కార్లపై దిగుమతి సుంకాలను సుమారు 40 శాతం వరకు తగ్గించే అవకాశం ఉంది. అయితే సుమారు 17,700 డాలర్లు (దాదాపు రూ.16.3 లక్షలు) కంటే ఎక్కువ ధర కలిగిన మోడళ్లకే ఇది వర్తిస్తుందని తెలిపింది. ప్రస్తుతం ఇవి పూర్తిగా విదేశాల్లో తయారై (సీబీయూ) వస్తున్నందున అత్యధిక టారిఫ్ లు చెల్లించాల్సి వస్తోంది. కానీ కాలక్రమేణా ఈ సుంకాలు మరింత తగ్గి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 10 శాతానికి దిగిరావచ్చని పేర్కొంది. అయితే ఈ ప్రక్రియ ఒక్కసారిగా కాకుండా, దశలవారీగా జరుగుతుందని తెలిపింది. అయినప్పటికీ ప్రస్తుతమున్న 70-110 శాతం మధ్య ఉన్న సుంకాలు 40 శాతానికి తగ్గడం పెద్ద ముందడుగు అని చెప్పకతప్పదు. ఇక్కడ గమనించాల్సి విషయం ఏమిటంటే, భారత్ లోకి విడిభాగాలు తెచ్చి, అసెంబ్లింగ్ చేసే కార్లు (సీకేడీ) ఇప్పటికే తక్కువ పన్నుల పరిధిలో ఉన్నాయి. కనుక ఈ సుంకాల తగ్గింపు ప్రభావం కేవలం పూర్తిగా విదేశాల నుంచి దిగుమతి అయ్యే (సీబీయూ) మోడళ్లపైనే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

ఏ కార్ల ధరలు తగ్గవచ్చు

ఎఫ్ టీఏ ఒప్పందం వల్ల ప్రధానంగా ప్రీమియం, లగ్జరీ కార్ల ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా మెర్సిడెస్ -బెంజ్ , బీఎండబ్ల్యూ, ఆడి, పోర్షే, వోల్వో, ఫోక్స్ వ్యాగన్ లాంటి బ్రాండెడ్ కార్ల ధరలు గణనీయంగా తగ్గే ఛాన్స్ ఉంది. కనుక ఈ లగ్జరీ కార్ల కొనాలనుకునే భారతీయ బయ్యర్లకు ఇది మంచి వార్తేనని చెప్పవచ్చు. అయితే యూరోపియన్ కంపెనీలకు చెందిన తక్కువ బడ్జెట్ కార్లు చాలా వరకు భారత్ లోనే తయారవుతున్నాయి. కనుక వీటిపై పెద్ద సుంకాలు తగ్గకపోవచ్చు. పైగా ఇప్పటికే ఇవి మారుతి సుజుకి, హ్యుందాయ్ , టాటా మోటార్స్ తో పోటీ పడుతున్నాయి. కాబట్టి ఎఫ్ టీఏ వల్ల వీటి ధరల్లో తక్షణ మార్పు ఉండకపోవచ్చు.

ఎలక్ట్రిక్ కార్ల పరిస్థితి ఏమిటి

ఇక ఎలక్ట్రిక్ కార్లు (ఈవీ) పరిస్థితి చాలా భిన్నంగా ఉండవచ్చు. కనీసం మొదటి ఐదేళ్ల వరకు యూరోపియన్ ఈవీలకు ఈ సంకాల తగ్గింపు వర్తించకపోవచ్చు. ప్రస్తుతం దేశీయ ఈవీ వెహికల్స్ తయారీని ప్రోత్సహించాలని భారత్ భావిస్తోంది. కనుక బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ , వోల్వో ఎలక్ట్రిక్ మోడళ్లపై సుంకాలు తగ్గించే అవకాశం తక్కువ. కనుక అవి ప్రీమియం ధరల వద్ద కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత్ –ఈయూల మధ్య ఎఫ్ టీఏ కుదిరినప్పటికీ, తుది టారిఫ్ షెడ్యూల్ వెలువడినప్పుడు మాత్రమే ఏయే కార్లపై, మోడళ్లపై రాయితీలు లభిస్తాయో తేలుతుంది. ఏడాదికి ఎన్ని కార్లకు అనుమతి ఉంటుంది అనేది స్పష్టమవుతుంది. అలాగే కంపెనీలు ఈ లాభాన్ని కొనుగోలుదారులకు ఎంత వరకు బదిలీ చేస్తాయో చూడాలి. ఏదేమైనా, ఈ ట్రేడ్ డీల్ వల్ల ప్రీమియం విభాగంలోని యూరోపియన్ కార్ల ధరలు మాత్రం తగ్గే అవకాశం కనిపిస్తోంది.

మెర్సిడెస్ బెంజ్ ఇండియా చీఫ్ ఏమంటున్నారు?

భారత్ –ఈయూ ఎఫ్ టీఏపై మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది భారత్ ఆటోమొబైల్ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని అన్నారు. అయితే సమీప భవిష్యత్ లో తమ కంపెనీ వాహనాల ధరలు తగ్గే అవకాశం లేదని ఆయన పేర్కొన్నారు.

"ప్రస్తుతం మెర్సిడెస్ బెంజ్ ఇండియా అమ్మకాల్లో 90 శాతానికి పైగా స్థానికంగానే తయారవుతున్నాయి. కేవలం 5 శాతం కార్లను మాత్రమే ఈయూ నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. కనుక సమీప భవిష్యత్ లో ఎఫ్ టీఏ కారణంగా మెరిడెస్ బెంజ్ వాహనాల ధరలు తగ్గుతాయని మేము అనుకోవడం లేదు"– సంతోష్ అయ్యర్, మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ 'ఇండియా –ఈయూల మధ్య ట్రేడ్ డీల్ జరగడం భారతదేశానికి దక్కిన చారిత్రాత్మక విజయం'గా అయ్యర్ అభివర్ణించారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com